జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 6 సంచిక 324 | హైదరాబాద్, ఫిబ్రవరి 14 మంగళవారం 2023 | 8 పేజీలు | వెల : 5.00



# తెలంగాణ అప్పు 5.29 లక్షల కోట్లు

**ప్రభుత్వం తీసుకున్నది రూ.2.83 లక్షల కోట్లు**
**కార్పొరేషన్ల పేరిట మరో రూ.1.49 లక్షల కోట్లు**
**గోదాముల నిర్మాణానికి నాబార్డు ఇచ్చింది 85 వేల కోట్లు**
**రాష్ట్రం ఏర్పడే నాటికి ఉన్న అప్పు రూ.75వేల కోట్లే**
**లోక్‌సభలో వెల్లడించిన కేంద్ర ప్రభుత్వం**

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ప్రభుత్వ రంగ సంస్థలు, కార్పొరేషన్లు కలిపి రూ.5.29 లక్షల కోట్ల మేర అప్పులు తీసుకున్నట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ఇందులో ప్రభుత్వ అప్పులు రూ.2,83,452కోట్లు ఉండగా.. ప్రభుత్వం రంగ సంస్థలు, కార్పొరేషన్ల పేరిట చేసిన అప్పులు రూ.1,49,472 కోట్లు ఉన్నాయని కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి తెలిపారు. లోక్‌సభలో కాంగ్రెస్ ఎంపీ ఉత్తమ్ అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి సోమవారం లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. రాష్ట్రం ఏర్పడే నాటికి తెలంగాణ ప్రభుత్వంపై రూ.75,577కోట్ల రుణ భారం మాత్రమే ఉందని తెలిపారు. 2014-15 నుంచి 2021-22 వరకు ఏడేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం రూ.2,07,875కోట్ల మేర కొత్త అప్పులు చేయగా.. మొత్తంగా అది రూ.2,83,452 కోట్లకు చేరిందని వెల్లడించారు. దీనికి అదనంగా గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధి కింద నాబార్డు నుంచి రూ.7,144 కోట్లు తీసుకుందని పేర్కొన్నారు. **(మిగతా 2లో..)**

# అదానీ స్కాంపై బీఆర్ఎస్ అవిశ్రాంత పోరు

**కేంద్రం వైఖరిని ఎండగట్టిన ఎంపీలు**
**పార్లమెంట్ వాయిదా పడేదాకా అదే జోరు**
**ముగిసిన బడ్జెట్ తొలి విడత సమావేశాలు**




హైదరాబాద్, ఫిబ్రవరి 13 : దేశ ఆర్థిక వ్యవస్థను భ్రష్టుపట్టించి ప్రపంచంలో భారత ప్రతిష్ఠను దిగజార్చిన అదానీ వ్యవహారంపై బీఆర్ఎస్ ఎంపీలు అలుపెరుగని పోరాటం చేశారు. గత నెల 31న రాష్ట్రపతి ప్రసంగంతో మొదలైన పార్లమెంట్ బడ్జెట్ తొలి విడత సమావేశాలు.. సోమవారం వాయిదా పడే దాకా బీఆర్ఎస్ ఎంపీలు అడుగడుగునా కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు. తిరిగి మార్చి 13న రెండో విడత సమావేశాలు ప్రారంభం కానున్నాయి. తొలి విడత సమావేశాలను అదానీ-హిండెన్‌బర్గ్ వ్యవహారం కుదిపేసింది. అదానీ వ్యవహారాన్ని నిగ్గుతేల్చేందుకు జాయింట్ పార్లమెంటరీ కమిటీని వేయాలని, లేదంటే సుప్రీం కోర్టు న్యాయమూర్తితో సమగ్ర విచారణ చేపట్టాలని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత కే కేశవరావు, పార్టీ లోక్‌సభాపక్ష నేత నామా నాగేశ్వర్‌రావు నేతృత్వంలో ఎంపీలు పార్లమెంట్ ఉభయ సభలను స్తంభింప చేశారు. లోక్‌సభ స్పీకర్, రాజ్యసభ చైర్మన్ బీఆర్ఎస్ నోటీసులను తిరస్కరించటంతో కేంద్ర ప్రభుత్వ వైఖరిని తీవ్రస్థాయిలో ఎండగట్టారు. కాంగ్రెస్, ఆప్, డీఎంకేతోపాటు భావసారూప్య పక్షాలను ఏకం చేసి కేంద్ర ప్రభుత్వంపై ఉద్యమించారు. బీఆర్ఎస్ చేసిన పోరాటానికి దేశంలోని మెజారిటీ విపక్షాలు మద్దతు పలికాయి.

**ప్రధానికి చెమటలు పట్టించిన ఎంపీలు**

పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమైన రోజు నుంచి బీఆర్ఎస్ ఎంపీలు పార్లమెంట్ ఉభయ సభలను స్తంభింప చేశారు. బీఆర్ఎస్ ఎంపీలు చేపట్టిన నిరసన పోరాటానికి భావసారుప్యతగల పార్టీలు అబ్బురపడ్డాయి. ఉభయ సభల్లో ప్రధాని మోదీ ప్రసంగాన్ని సైతం అడ్డుకొని తెగువ చాటిన బీఆర్ఎస్ ఎంపీలను దేశంలోని విపక్ష పార్టీల నేతలు ప్రశంసించారు. **(మిగతా 2లో..)**



## ఖాళీ భూములపై చేతులెత్తేసిన ప్రభుత్వం..

**సామాన్యుల గోడు వినేదెవరు?**

హైదరాబాద్ లాంటి శరవేగంగా అభివృద్ధి చెందుతున్న నగరంలో భూముల విలువ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. నగర శివారులోనే భూముల ధరలు ఆకాశాన్ని అంటుతుంటే నగరం నడిబొడ్డున ధరలు ఇంకెలా ఉంటాయో అర్థం చేసుకోవచ్చు. నగరం చుట్టుపక్కల ఎక్కడ చూసినా గజం లక్షన్నర రూపాయల పైనే పలుకుతోంది. దీంతో భూ భకాసురుల కన్ను వీటిపై పడింది. ఎక్కడైనా ప్రభుత్వ భూమి కనిపించిందా? గుటుక్కుమని మింగేస్తూ జెండా పాతేస్తున్నారు. నకిలీ పత్రాలు సృష్టించి కోర్టులకెక్కి ప్రభుత్వాలను ముప్పుతిప్పలు పెడుతున్నారు. ఒకసారి కోర్టుకెక్కితే తేలేందుకు ఎన్ని సంవత్సరాలు పడుతుందో ఊహించలేం. ఇప్పటికే ఇలాంటి వేలాది కేసులు కోర్టుల్లో మూలుగుతున్నాయి. ఇది ఒక్క హైదరాబాద్‌కే పరిమితం కాలేదు. రాష్ట్రంలో ప్రతి చోటా ఉన్నదే. ఈ బాధ అంతా ఎందుకనుకుందో ఏమో ఖాళీ భూములను అమ్మేడమే బెటరని భావిస్తోంది. **(మిగతా 2లో..)**

# రేపు కొండగట్టుకు సీఎం కేసీఆర్

**దాదాపు 3 గంటల పాటు గుట్టపైనే ఉండనున్న సీఎం**
**అనంతరం జేఎన్టీయూలో అధికారులతో సమావేశం**
**ఇటీవల కొండగట్టుకు రూ.100 కోట్లు మంజూరు**



హైదరాబాద్, ఫిబ్రవరి 13 : కొండగట్టు ఆంజనేయస్వామిని ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు బుధవారం దర్శించుకోనున్నారు. నిజానికి మంగళవారమే సీఎం కేసీఆర్ కొండగట్టులో పర్యటిస్తారని అంతా భావించారు. అయితే, ఆంజనేయస్వామిని దర్శించుకోవటానికి మంగళవారం రాష్ట్ర నలుమూలల నుంచి వేల మంది భక్తులు వస్తారు. తన పర్యటనతో భక్తులకు ఇబ్బందులు కలగకూడదని భావించిన సీఎం కేసీఆర్.. తన పర్యటనను బుధవారానికి వాయిదా వేసుకొన్నారని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ తెలిపారు. బుధవారం ఉదయం సీఎం కేసీఆర్ హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి కొండగట్టుకు చేరుకొంటారని వెల్లడించారు. స్వామివారిని దర్శించుకొని గుట్టపై ఉన్న కోనేరు, కొత్త పుష్కరిణి, బేతాళస్వామి గుడి, సీతమ్మ కన్నీటిధార, కొండలరాయుడి గుట్ట తదితర స్థలాలను పరిశీలిస్తారని వివరించారు. అనంతరం జేఎన్టీయూ సమావేశ మందిరంలో అధికారులు, ప్రజాప్రతినిధులతో సీఎం కేసీఆర్ సమీక్షిస్తారని పేర్కొన్నారు. కాగా, ఇటీవలే కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయ అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ రూ.100 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే.

కొండగట్టు అభివృద్ధికి మాస్టర్‌ప్లాన్

సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయ డిజైన్ల రూపకర్త, ప్రముఖ ఆర్కిటెక్ట్ ఆనందసాయి ఇప్పటికే రెండుసార్లు కొండగట్టు క్షేత్రాన్ని పరిశీలించారు. ఆయన గుట్ట అభివృద్ధికి ఒక నమూనాను రూపొందించినట్టు తెలుస్తున్నది. యాదగిరిగుట్టపై 3 ఎకరాల స్థలమే అందుబాటులో ఉండగా, కొండగట్టుపై 12 ఎకరాల స్థలం అందుబాటులో ఉన్నది. దీంతో ఆలయాన్ని సర్వాంగసుందరంగా తీర్చిదిద్దాలని నిర్ణయించినట్టు సమాచారం. వాస్తు ప్రకారం గుట్టపైకి ఈశాన్యం వైపు నుంచి రోడ్డును నిర్మించే విషయాన్ని పరిశీలిస్తున్నట్టు తెలుస్తున్నది. ఒక వేళ కొత్త మార్గాన్ని నిర్మించడం వీలుకాకపోతే ప్రస్తుతం ఉన్న ఘాట్ రోడ్డును ఈశాన్యం వైపునకు మళ్లించాలని చూస్తున్నట్టు సమాచారం. గుట్టపై 125 అడుగుల హనుమంతుడి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్టు తెలుస్తున్నది. స్వామివారి ఆలయ విస్తరణ, అనుబంధ నిర్మాణాలన్నీ కృష్ణ శిలతో చేపట్టాలని నిర్ణయించినట్టు సమాచారం.

# కేంద్రంపై దళితులు కన్నెర్ర

**వర్గీకరణ చేపట్టకపోవడంపై ఎమ్మార్పీఎస్ నేతల తీవ్ర ఆగ్రహం**
**విజయవాడ-హైదరాబాద్ హైవే దిగ్బంధానికి పిలుపు**
**ఎమ్మార్పీఎస్ నేత మంద కృష్ణను గృహ నిర్బంధం చేసిన పోలీసులు**




హైదరాబాద్, ఫిబ్రవరి13 : కేంద్రంలోని బీజేపీ సర్కారుపై దళిత సంఘాలు మండిపడ్డాయి. హామీ ప్రకారం ఎస్సీ వర్గీకరణ చేపట్టకుండా తొమ్మిదేండ్లుగా కేంద్రం మౌనం వహిస్తుండటంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోదీ తీరును ఎండగడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం నిరసనలకు దిగాయి. ఇదే డిమాండ్‌తో ఎమ్మార్పీఎస్ నేత మంద కృష్ణమాదిగ హైదరాబాద్-విజయవాడ హైవే దిగ్బంధానికి పిలుపునిచ్చారు. నిరసనలో పాల్గొనకుండా ఆయనను పోలీసులు ముందస్తుగా గృహ నిర్బంధం చేశారు. ఎమ్మార్పీఎస్ పిలుపు మేరకు ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా, హైదరాబాద్‌లోని హయత్‌నగర్‌లో దళిత, ఉపకులాలతో పాటు వివిధ ప్రజాసంఘాల నేతలు ఆందోళనలో పాల్గొన్నారు. జాతీయ రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని అనంతరం విడిచిపెట్టారు.

**బీజేపీకి గుణపాఠం తప్పదు: దళిత నేతలు**

వంద రోజుల్లోనే ఎస్సీ వర్గీకరణ చేపడుతామన్న హామీని విస్మరించిన బీజేపీకి రాబోయే రోజుల్లో గుణపాఠం తప్పదని దళిత సంఘాల నేతలు హెచ్చరించారు. ఆయా చోట్ల నిరసనల్లో పాల్గొన్న పలువురు నేతలు మాట్లాడారు. ఎస్సీలకు బీజేపీ తీరని ద్రోహాన్ని తలపెట్టిందని, తొమ్మిదేండ్లుగా వర్గీకరణ చేపట్టడం లేదని మండిపడ్డారు. ఇప్పటికైనా ఎస్సీ వర్గీకరణను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. లేకుంటే దళితుల ఆగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుందని స్పష్టం చేశారు. ఆయా కార్యక్రమాల్లో 57 ఎస్సీ ఉపకులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు చింతల రాజలింగం, తోకల చిరంజీవి, ఎమ్మార్పీఎస్, ఎంజేఎఫ్ నేతలు పాల్గొన్నారు.

పూలే - అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)
అంబేడ్కర్ రాజనీతి మూవ్ మెంట్ (ARM)
(A Unit of JAC Regn. No. 1047 of 2016)
Central Office: # 6-2-29/3/12, 3rd Floor, Doublat Plaza, Lakdi-ka-pool, Hyderabad-500004
https://ambedkarrajaneethi.com Email : ambedkarrajaneethimovement@gmail.com
ఆత్మ గౌరవ పరిరక్షణే మన లక్ష్యం - రండి కదలిరండి
బహుజన మిత్రులారా!
జై భీమ్
భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 74 సంవత్సరాలు అయినప్పటికీ 85 % బహుజనుల సమస్యలు సమస్యలుగానే ఉంటున్నాయి. అత్యధిక జనాభా కలిగి ఉన్న బహుజనులు కూడా, బహుజన సభ్యులను మెమోరాండం ద్వారానే ప్రభుత్వాలను అడుక్కుంటున్నారు. సమస్యలు అర్థం కాని అల్పసంఖ్యాక ఆధిపత్యకులాలు ఈ దేశాన్ని ఏలుతున్నారు. మన దేశాభివృద్ధి జరగాలంటే సమస్యలకు పరిష్కారం తెలిసిన బహుజనులు,పూలే పోరాట పటిమతో బాబా సాహెబ్ డా.అంబేడ్కర్గారు రాజ్యంగం ద్వారా కల్పించిన హక్కులతో ఒకరి సమస్యను ఒకరు సమర్థించుకుంటూ చేయి చేయి కలిపి ముందుకు సాధిద్దాం. బహుజన కులాల మధ్య అంతరాలను తొలిగించి సభ్యత్వాలను పెంపొందిస్తూ బహుజనుల ఆత్మ గౌరవాన్ని కాపాడుకొందాం.
సమ సమాజ స్థాపనకు ఈ సామాజిక ఉద్యమంలో లక్షలాది మంది మెంబర్స్‌గా చేరడం వల్ల మన సమస్యలను మనమే పరిష్కరించుకోవడమే కాకుండా బహుజన రాజ్యాధికారం వైపు నడిపించగలము.
ప్రధాన ఆశయాలు
సమసమాజ స్థాపనకు పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS) ఆశయాల పట్ల అవగహన కల్పించడానికి రండి.. కదలి రండి..
1. బహుజన సమస్యలను సంవత్సరాల తరబడి పరిష్కారం కాకుండా పేదవాడిని ఇంకా పేదవాడుగా... గుడిసెలను ఇంకా పూడి గుడిసెలుగా... మురికి వాడలను ఇంకా మురికి కుపాలుగా చేస్తూ.. అల్ప సంఖ్యాక ఆధిపత్యకులాలు పరిపాలిస్తున్నారు. అందువల్ల దేశాభివృద్ధి కావాలంటే సమస్యలను పరిష్కరించే సత్తా ఉన్న అత్యధిక జనాభా కలిగిన బీసీలను ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలనేది ప్రతిపాదన.
2.మహిళలను అబలలుగా ఈ సమాజం చిత్రీకరిస్తుంది. కాబట్టి అబల కాదు సబల అని నిరూపించడానికి అన్ని రంగాల్లో మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించాలని ప్రతిపాదిస్తుంది.
3.ఏ కులం సమస్యలు ఆ కులం వారికే తెలుస్తాయి. కానీ 40 లక్షల జనాభా ఉన్న కులాలు ఇంకా అసెంబ్లీ మెట్లు ఎక్కలేదు. కాబట్టి 5 లక్షల జనాభా ఉన్న ప్రతి కులం నుండి నాయకులను అసెంబ్లీకి ఎమ్మెల్యేలుగా పంపాలని ప్రతిపాదన.
4. రిజర్వేషన్ల వల్ల రాష్ట్రం నాశనం అవుతుందని కొంతమంది అల్ప సంఖ్యాకులయిన పాలక కులాల వారు బాధపడుతున్నారు. అందువల్ల భారత రత్న బాబా సాహెబ్ డా.బి.ఆర్.అంబేడ్కర్ గారు భారత రాజ్యంగ పీఠికలో ప్రతిపాదించిన సమానత్వ సిద్దాంతం ప్రకారం రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికన అన్ని రంగాల్లో అవకాశాలు కల్పిస్తూ మీరెంతో మీకంత ( మీ జనాభా ఎంతో మీకంత రిజర్వేషన్ ) అని ప్రతిపాదిస్తుంది.
5.డా. బీ.ఆర్.అంబేడ్కర్ గారు ప్రతిపాదించిన విధంగా ముస్లీం,క్రిస్టియన్,ఎస్సీ,ఎస్టీ,బుద్ధిస్టులకు సేపరేట్ ఎలక్టోరేట్ (ప్రత్యేక నియోజక వర్గాలు) అవసరమని ప్రతిపాదిస్తుంది.
6.సమతా కులం: కులాంతర వివాహం చేసుకున్న వారి యొక్క పిల్లలకు సమతాకులంగా నామకరణం చేస్తే ప్రభుత్వం అంగీకరించాలి. ఆ నవ తరానికి ఆర్థిక, రాజకీయ, ఉద్యోగ, విద్యా రంగాలలో ప్రాముఖ్యత ఇవ్వాలి మరియు వారి తల్లిదండ్రులకు ప్రాముఖ్యతతో కూడిన రక్షణ కల్పించాలి. తద్వారా 150 సంవత్సాలతో అంబేడ్కర్ కోరుకున్న కుల రహిత సమాజాన్ని చూడవచ్చు.
ఈ ప్రతిపాదనలలో ఏ ఒక్క ప్రతిపాదనను అంగీకరించినా...వారు ప్రతి ఒక్కరూ వారి వారి కుటుంబ సభ్యులతో సహా www.ambedkarrajaneethi.com వెబ్సైట్ ద్వారా సభ్యులుగా చేరి ఆశయ సాధనకు మద్దతు తెలిపి, బహుజన ఆత్మగౌరవాన్ని పరిరక్షించుకునేందుకు రండి.. కదలిరండి...
కమిటీల నిర్మాణం
రెండు తెలుగు రాష్ట్రాలలో రాష్ట్ర,జోనల్,పార్లమెంట్,అసెంబ్లీ, మండల స్థాయిలలో కమిటీల నిర్మాణం జరుగుతుంది.
ప్రతి కమిటీలో కనీసం 21 మంది లేదా అంతకంటే ఎక్కువమంది సభ్యులుగా ఉంటారు.
అదేవిధంగా ప్రతి కమిటీలో కనీసం 7 కులాల నుండి లేదా అంతకంటే ఎక్కువ కులాల నుండి ప్రాతినిథ్యం కలిగివుంటుంది.

# ఖాళీ భూములపై చేతులెత్తేసిన ప్రభుత్వం..

(మొదటి పేజీ తరువాయి)

అయితే, తొలుత గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఖాళీగా పడి ఉన్న ప్రభుత్వ స్థలాలాను అమ్మేయాలని ప్రభుత్వం నిర్ణయించుకున్నట్టు తెలుస్తోంది. ఆ బాధ్యతను హెచ్ఎండీఏకు అప్పగించినట్టు కూడా సమాచారం. ఇప్పుడీ నిర్ణయంపై సర్వత్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**ప్రభుత్వానికే దిక్కులేకపోతే..**

ఖాళీ స్థలాలను ప్రభుత్వమే రక్షించుకోలేకపోతే ఇక సామాన్యుల సంగతేంటన్న ప్రశ్న తెరపైకి వచ్చింది. అక్రమార్కులు, భూకబ్జాదారుల నుంచి తమ భూములను ఎలా రక్షించుకోగలుగుతామని ప్రశ్నిస్తున్నారు. నలుగురైదుగురు కలిసి ఖాళీ భూమిలో జెండా పాతేసి తమదేనంటే ఇక తాము చేసేదేముంటుందని వాపోతున్నారు. బలమైన పోలీసు వ్యవస్థ, రెవెన్యూ యంత్రాంగం ఉండి కూడా ప్రభుత్వం చేతులెత్తేడమంటే కబ్జాదారులకు కొమ్ముకాయడమేనని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**ప్రభుత్వ స్థలాల ఆక్రమణ**

ఒక్క హైదరాబాద్‌లోనే కాదు.. ప్రభుత్వ స్థలాల ఆక్రమణ ఇటీవలి కాలంలో విపరీతమైంది. రియల్ ఎస్టేట్ భూం పెరిగాక ఇది మరింత ఎక్కువైంది. చెరువులను, పార్కులను యథేచ్ఛగా ఆక్రమించేసన్తా అపార్ట్‌మెంట్లు, విల్లాలు కట్టేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతమవుతున్నా ప్రభుత్వం చేష్టలుడిగి చూస్తోంది తప్ప చర్యలు తీసుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది. అక్రమార్కులతో అధికారులు కుమ్మక్కు కావడంతో ఈ కబ్జాల వ్యవహారం రోజురోజుకు మరింత పెరుగుతోంది.

**ఆదాయం కోసం అమ్మేయాలని..**

అధికారుల అండతో భూకబ్జాలు పెరిగిపోతుండడం, వాటిని తిరిగి సొంతం చేసుకునేందుకు ఏళ్లకేళ్లు కోర్టులో పోరాడాల్సి వస్తుండడంతో అంతకంటే వాటిని అమ్మేయడం ద్వారా ఆదాయం పెంచుకోవడమే బెటరన్న నిర్ణయానికి ప్రభుత్వం వచ్చింది. ఉన్న భూములను అమ్మేసి ఆదాయం పెంచుకోవచ్చన్న ప్రభుత్వ నిర్ణయాన్ని పక్కనపెడితే, భవిష్యత్ సంగతేంటన్న ప్రశ్న తెరపైకి వచ్చింది.

**కోట్లు వెచ్చిస్తారా?**

అక్రమార్కులకు చిక్కకుండా ఉన్న భూములు అమ్మేయాలన్న ప్రభుత్వ నిర్ణయంపై ప్రతిపక్షాలు కూడా మండిపడుతున్నాయి. ఖాళీ భూములు ఉన్నవి ప్రభుత్వ భవిష్యత్ అవసరాల కోసమేనన్న విషయాన్ని ప్రభుత్వం గుర్తెరిగితే మంచిదని అంటున్నారు. ప్రభుత్వ భూములన్నీ అమ్మేస్తే భవిష్యత్తులో భూమి అవసరమైనప్పుడు ప్రభుత్వం ఏం చేస్తుందని ప్రశ్నిస్తున్నారు. అప్పుడు కోట్లకు కోట్లు ఖర్చుపెడుతుందా? అని నిలదీస్తున్నారు. భవిష్యత్తులో ఆసుపత్రి, విద్యాసంస్థలు వంటివి నిర్మించాల్సి వచ్చినప్పుడు అప్పుడు కోట్లాది రూపాయలు వెచ్చించి ప్రైవేటు వ్యక్తుల నుంచి భూములు కొంటారా? అని ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు.

**విక్రయానికి గుర్తించిన స్థలాలివే..**

ఖాళీ స్థలాలను అమ్మేయాలన్న నిర్ణయానికి వచ్చిన ప్రభుత్వం అలాంటి స్థలాలను గుర్తించాలంటూ ఆ బాధ్యతను హెచ్ఎండీఏకి అప్పగించింది. దీంతో అధికారులు హైదరాబాద్ జిల్లాతో పాటు రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల పరిధిలో ఉన్న ఇలాంటి స్థలాలను కూడా గుర్తించారు. హైదరాబాద్ జిల్లాతో పాటు గ్రేటర్‌లోని రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాలో ప్రభుత్వ భూములు, స్థలాలు పెద్దఎత్తున ఉన్నాయి. వాటిలో కొన్నింటిని పలు సంస్థలకు వాటి అవసరాలకు అనుగుణంగా కేటాయింపులు చేశారు. కొన్ని ప్రాంతాల్లో లే-అవుట్లను అభివృద్ధి చేశారు. ఇలా కేటాయింపులు చేయగా మిగిలిన భూములు చాలా ఉన్నాయి. శివారులోని ఒక్కో రెవెన్యూ గ్రామ పరిధిలో ప్రభుత్వ భూములు 300 ఎకరాల నుంచి 500ఎకరాలకు పైగా ఉన్నట్టు అంచనా.

**80కి పైగా గుర్తింపు**

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో వివిధ ప్రాంతాల్లో ప్రభుత్వ స్థలాల కబ్జాపై ఇటీవలికాలంలో ప్రభుత్వానికి స్థానికులు, స్వచ్ఛంద సంస్థల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయి. దీంతో.. ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో ఉన్న హైదరాబాద్ జిల్లాతో పాటు రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల్లో రెవెన్యూ గ్రామాలవారీగా 100 గజాల నుంచి ఎకరం, రెండెకరాల వరకూ విస్తీర్ణం ఉన్న స్థలాలను గుర్తించాలని ఇటీవల ఉన్నతాధికారులు ఆదేశాలిచ్చినట్లు సమాచారం.ముఖ్యంగా కాలనీల మధ్యలో ఉండి అన్యాక్రాంతమవుతున్న స్థలాలను మాత్రమే గుర్తించాలని స్పష్టంగా పేర్కొన్నట్లు సమాచారం. దాంతో రెవెన్యూ అధికారులు అలాంటి స్థలాల జాబితాను సిద్ధం చేశారు. మొదటి దశలో రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాలో 38 వరకు స్థలాలను గుర్తించి ఇటీవలే వాటిని వేలం వేశారు. రెండో దశలో మరో 50కి పైగా స్థలాలను గుర్తించినట్లు తెలిసింది. వాటిని హెచ్ఎండీఏ అధీనంలోకి తీసుకుని అమ్మకాలు జరుపుతున్నారు. హెచ్ఎండీఏ అధికారులు సంబంధిత స్థలానికి గూగుల్ కోఆర్డినేట్స్ నిర్ణయించి, విక్రయించడానికి అనువుగా తీర్చిదిద్దుతున్నారు. ఇటీవల వేలంలో మిగిలిన 29 స్థలాలతో పాటు రెండో దశలో గుర్తించిన స్థలాలనూ విక్రయించేందుకు చర్యలు చేపడుతున్నారు.

**కోర్టుకెళ్లిన విజయశాంతికి ఎదురుదెబ్బ**

ప్రభుత్వ భూములు అమ్మడం సరికాదంటూ బీజేపీ నేత విజయశాంతి గతంలో హైకోర్టును ఆశ్రయించారు. కోకాపేట, ఖానమెట్ భూములను వేలం వేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని ఆమె కోర్టులో సవాలు చేశారు. నిధుల కోసం రాజ్యంగా విరుద్ధంగా భూములను విక్రయిస్తున్నారని, దీనిని ఆపాలని కోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. అయితే, కోర్టులో ఆమెకు ఎదురుదెబ్బ తగిలింది. ప్రభుత్వం తన భూములను విక్రయించడాన్ని తప్పుబట్టలేమని స్పష్టం చేస్తూ విజయశాంతి దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టేసింది.

# తెలంగాణ అప్పు 5.29 లక్షల కోట్లు

(మొదటి పేజీ తరువాయి)

మరోవైపు తెలంగాణ ప్రభుత్వ రంగ సంస్థలు, కార్పొరేషన్లు 2014 జూన్ నుంచి 2022 అక్టోబరు మధ్య 12 జాతీయ బ్యాంకుల నుంచి రూ. 1,30,904 కోట్ల మేర అప్పులు తీసుకున్నాయనివెల్లడించారు. ఇవి కాకుండా.. గోదాముల నిర్మాణానికి వేర్‌హౌస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నిధి కింద నాబార్డు రూ. 92,728.89 కోట్లు మంజూరు చేసి రూ. 85,227.94 కోట్లను విడుదలచేసిందని తెలిపారు. ఆహార శుద్ధి నిధి కింద ఖమ్మం జిల్లా సత్తుపల్లి, బూర్గుపాడులో మెగా ఫుడ్ పార్కు ఏర్పాటుకు టీఎస్ఐఐసీకి రూ. 2,883 కోట్ల మేర రుణాన్ని మంజూరు చేసి రూ. 1007.1కోట్లు విడుదల చేసిందని వెల్లడించారు. పలు ప్రాజెక్టుల నిర్మాణానికి మౌలిక సదుపాయాల అభివృద్ధి సహకారం కింద రూ. 14516.65 కోట్లను మంజూరు చేసి.. 11424.66కోట్లను విడుదల చేసిందని వివరించారు.

# అదానీ స్కాంపై బీఆర్ఎస్ అవిశ్రాంత పోరు

(మొదటి పేజీ తరువాయి)

తమ రాష్ట్ర సమస్యలపై, కేంద్రం లోగడ రాష్ట్రానికి ఇచ్చిన హామీలను సాధించేందుకు పోరాటం చేస్తూనే, అదేస్థాయిలో దేశాన్ని కుదిపేస్తున్న అదానీ వ్యవహారంలో బీఆర్ఎస్ ఎంపీలు ప్రదర్శించిన పోరాట పటిమను విపక్ష పార్టీలు అభినందించాయి. రోజూ పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కాగానే వాయిదా తీర్మానానికి పట్టుబట్టడం, కేంద్రం చర్చకు అనుమతి ఇవ్వకపోవడంతో పార్లమెంట్ ప్రాంగణంలోని గాంధీ విగ్రహం వద్ద రోజుకో రూపంలో నిరసన తెలిపిన తీరుపై దేశవ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తం అయ్యాయి.

**మోదీ.. అదానీ మాటెత్తితే ఒట్టు**

అదానీ వ్యవహారంపై ఇంత జరుగుతున్నా ప్రధానమంత్రి నరేంద్రమోదీ మాత్రం పార్లమెంటులో నోరు విప్పలేదు. జేపీసీ వేయాలని బీఆర్ఎస్ సహా విపక్ష ఎంపీలు చేసిన డిమాండ్‌కు అంగీకరించి తన చిత్తశుద్ధి నిరూపించుకునే ప్రయత్నం చేయలేదు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానం సందర్భంగా ప్రసంగించిన ప్రధాని మోదీ.. తనపై బురదజల్లుతున్నారని బాధపడ్డారు కానీ అదానీ వ్యవహారంలో తన, కేంద్ర ప్రభుత్వ పారదర్శక వైఖరి ఇదీ అని చెప్పలేకపోయారు. ఈ విషయాన్నే బీఆర్ఎస్ ఎంపీలు ప్రశ్నించారు. ఎందుకు అదానీ వ్యవహారంపై జేపీసీ వేసేందుకు మోదీ వెనకాడుతున్నారని పదే పదే ప్రశ్నించి కేంద్ర ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టారు. ఉభయసభలు వాయిదా పడినా అదానీ వ్యవహారంపై పోరాటం మాత్రం కొనసాగించాలని బీఆర్ఎస్ నిర్ణయించింది.

# పులుమద్దిలో హాత్ సే హాత్ జోడో

## మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్



వికారాబాద్ బ్యూరో 13 ఫిబ్రవరి ప్రజాపాలన : టిఆర్ఎస్, బిఆర్ఎస్ పార్టీగా మారినా ప్రజల తలరాతలు మారవని మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ విమర్శించారు. సీఎం కేసీఆర్ నూటొక్క వాగ్దానాలు చేసిన పూర్తి చేయలేని అసమర్థుడని ధ్వజమెత్తారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి హాత్ సే హాత్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మంగళవారం వికారాబాద్ మండల పరిధిలోని పులుమద్ది గ్రామంలో రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో కార్యక్రమానికి కొనసాగింపుగా టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు హాత్ సే హాత్ జూడో కార్యక్రమాన్ని వికారాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బిల్లపాటి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పులుమద్ది మాజీ గ్రామ సర్పంచ్ మండల కాంగ్రెస్ వర్కింగ్ పార్టీ అధ్యక్షుడు బోయిని శివయ్య ముదిరాజ్ అధ్యక్షతన గడపగడపకు తిరిగి కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులను వివరించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ ప్రతి మనస్సుకు తట్టే విధంగా కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి వివరించామన్నారు. ఏ ఊర్లోనైనా ఆర్ అండ్ బి రోడ్లు మంచిగున్నాయా అని ప్రశ్నించారు. టిఆర్ఎస్ 101వాగ్దానాలలో ఒకటో రెండో వాగ్దానాలను మాత్రమే నెరవేర్చిందని దెప్పి పొడిచారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఒకే దఫాలో రుణమాఫీ చేస్తామని భరోసా కల్పించారు. రెండుసార్లు అబద్ధాలను నమ్మి ఓటేశారు. కానీ ఈసారి నిజం తెలుసుకొని విజ్ఞతతో ఓటెయ్యాలని కోరారు. రైతులు ఆత్మ హత్యలు చేసుకుంటే వారి దహన సంస్కారాలు నిర్వహించేందుకే స్మశానవాటికలను సిఎం కేసీఆర్ నిర్మించారని ఘాటుగా స్పందించారు. నరేంద్ర మోడీ జీరో అకౌంట్ తెరిపించి ప్రతి అకౌంట్లో 15 వేలు ఇస్తానని మోసం చేశాడని విమర్శించారు. బిజెపిలో అప్పట్లో ఉన్న అటల్ బిహారీ వాజ్ పేయిలా కాకుండా ఇప్పుడున్న ద్వంద్వ పాలకులు నరేంద్రమోదీ, అమిత్ షాలు పెద్ద క్రిమినల్స్ అని తూలనాడారు. ఇప్పుడున్న ఎమ్మెల్యే గ్రామాల అభివృద్ధిని పట్టించుకుంటున్నాడా అని ప్రజలనుద్దేశించి అడిగారు. డ్వాక్రా గ్రూపులను పాతాళ లోకంలోకి తొక్కిన ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కుతుందని విమర్శించారు. గత ఎన్నికల్లో పులుమద్ది గ్రామంలో నాకు మైనస్ ఓట్లు వచ్చాయి. ఈసారి నాకు అత్యధిక మెజార్టీ పులుమద్ది గ్రామం నుండి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణను ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని తప్పక ఆశీర్వాదించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అసైన్ మెంట్ భూములకు క్రయవిక్రయ హక్కులు కల్పిస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వల్ల ప్రజలకు ఒరిగిందేమీ లేదని ఎత్తి చూపారు. కేంద్ర ప్రభుత్వం పన్నుల రూపంలో ప్రజలను పీడించి కార్పొరేట్ బడాబాబులకు దోచిపెడుతుందని చెప్పారు. దేశ ప్రజలు ఈ విషయన్ని గమనిస్తున్నారని అన్నారు. బీజేపీ మతాల పేరుతో దేశాన్ని విధ్వంసం చేసే కుట్ర చేస్తుందని ధ్వజమెత్తారు. అదేవిదంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మహిపాల్ రెడ్డి, ఎంపిపి కామిడి చంద్రకళ, వికారాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బిల్లపాటి రాజశేఖరరెడ్డి, రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శి చామల రఘుపతి రెడ్డి, వికారాబాద్ నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ చావల శ్రీనివాస్ ముదిరాజ్, వికారాబాద్ మున్సిపల్ మాజీ చైర్మన్ సత్యనారాయణ, బ్లాక్ ఎ అధ్యక్షుడు కామిడి అనంత్ రెడ్డి, వికారాబాద్ మండల కో ఆప్షన్ మెంబర్ ఎర్రవల్లి మాజీ సర్పంచ్ జాఫర్, కామిడి కమాల్ రెడ్డి, బురాన్ పల్లి మనోహర్ గౌడ్, మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు అయ్యూబ్ అన్సారీ, బాలక్లిష్ణ, నవీన్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రణాళికబద్ధమైన ఆర్థిక వ్యవహారాలే మోసపోకుండా చేస్తుంది

**వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి**




వికారాబాద్ బ్యూరో 13 ఫిబ్రవరి ప్రజాపాలన : ప్రణాళికబద్ధమైన ఆర్థిక వ్యవహారాలే మనుషులను మోసపోకుండా చేస్తుందని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఫైనాన్షియల్ లెటరసీ వారోత్సవాలలో భాగంగా బ్యాంకర్లు ముద్రించిన పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం ఫిబ్రవరి మాసంలో ఇట్టి అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలు ఆర్థిక లావాదేవీలలో మోసపోకుండా అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఈనెల 13 నుండి 17 వరకు లిటరసీ క్యాంపులు నిర్వహించి సైబర్ నేరాలు, యాప్ ల ద్వారా రుణాలపై జాగ్రత్తలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ప్రజలు మోసపోకుండా ఆర్బిఐ ఆమోదం ఉన్న బ్యాంకుల ద్వారానే రుణాలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ సంచిత్ గంగ్వార్, జిల్లా రెవెన్యూ అధికారి అశోక్ కుమార్, ఎల్ డిఎం రాంబాబు, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి

## ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

**వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి**



వికారాబాద్ బ్యూరో 13 ఫిబ్రవరి ప్రజాపాలన : ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చేసిన ప్రజల నుండి వారి సమస్యలపై 251 ఫిర్యాదులను కలెక్టర్ స్వీకరించారు. ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 3:00 గంటల వరకు స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత అధికారులకు అందజేసి వచ్చిన దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతను ఇచ్చి ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, పెండింగ్ లో ఉంచరాదని అన్నారు. అంతకుముందు కలెక్టర్ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన క్యాంటీన్ ను జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్యాంటీన్ లో నాణ్యమైన ఆహారంతో పాటు, స్వచ్ఛమైన తాగునీరు అందించాలని అలాగే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదన కలెక్టర్ రాహుల్ శర్మ, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ సంచిత్ గంగ్వార్, జిల్లా రెవెన్యూ అధికారి అశోక్ కుమార్, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వెంకటరత్నమ్మ భౌతిక్కాయని సందర్శించి నివాళులు అర్పించిన టిడిపి నాయకులు



మధిర ఫిబ్రవరి 13 ప్రజాపాలన ప్రతినిధి :మధిర అయ్యప్ప నగర్ వాస్తవ్యులు శ్రీఅమర లక్ష్మణ్ రావు అమ్మస్వర్గీయచలువాది అప్పయ్య కుమార్తె అమరవెంకతరత్నమ్మభౌతికకాయాన్నిలి సందర్శించినివాళు లుఅర్పించిసంతాపం ప్రకటించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన రాష్ట్ర టీడీపీ నాయకులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం వారి కుటుంబ వైద్యులు డాక్టర్ వాసిరెడ్డి సతీష్ కుటుంబ సుపరిచితులు టీడీపీ నాయకులు మై నీడు జగన్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# బట్టూ వీరభద్రం దశదిన కర్మకు హాజరైన కాంగ్రెస్ నాయకులు



మధిర రూరల్ ఫిబ్రవరి 13 మండలం పరిధిలో సోమవారం నాడు కాంగ్రెస్ పార్టీ నాయకులు మహాదేవపురం గ్రామ వాసి లిబట్టూ గోవిందరావు తండ్రి లిబట్టూ వీరభద్రం ఇటీవల కాలంలో కాలం చేసినారు వారి దశదినకర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లిసూరంశెట్టి కిషోర్‌లి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు లిదారా బాలరాజులి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లిఅద్దంకి రవికుమార్‌లి. గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు. లిమురళీకృష్ణలి. సైదల్లిపురం సర్పంచ్ లిపులి బండ్ల చిట్టిబాబులి. మాజీ ఎంపీటీసీ లిఐలూరి సత్యనారాయణరెడ్డిలి. మండల నాయకులు లినిడమానూరు వంశీలి . లిసంపసాల రామకృష్ణ. ఇమ్మడి సాంబయ్య. చాపల మడుగు రాములులి తదితరులు పాల్గొని నివాళులర్పించారు

# ప్రభుత్వం కేటాయించిన భూములపై ప్రైవేటు వ్యక్తుల ఆగడాలు

**అడ్డు వస్తే తుపాకులతో కాల్చేస్తామని బెదిరింపులు**
**మాజీ సైనికుడి కుటుంబానికి న్యాయం జరగనుందా...!**



జవాహర్ నగర్ (ప్రజాపాలన ప్రతినిధి) : మేడ్చల్ జిల్లా కాప్రా మండల్ జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అగ్రాస్ పల్లి సమీపంలో 138 సర్వే నంబర్ గల స్థలాన్ని కబ్జా చేసిన కొందరు వ్యక్తులు. 1959లో మాజీ సైనికుడైన చాడ నర్సింహా రెడ్డి దేశానికి చేసిన సేవలను ప్రభుత్వం గుర్తస్తూ జవహర్ నగర్ లోని సర్వే నంబర్ 138 గల 5 ఎకరాల స్థలాన్ని జీవనాధారం కొరకు వ్యవసాయం చేసుకోవడానికి కేటాయించారు. నరసింహారెడ్డి తదనంతరం అతని కుటుంబ సభ్యులు వ్యవసాయం చేస్తూ జీవనాధారం కొనసాగిస్తున్నారు. ప్రభుత్వం కేటాయించిన భూమిలో యధావిధిగా వ్యవసాయం చేసుకుంటు ఉండగా కొందరు ప్రైవేటు వ్యక్తులు కబ్జా చేయడానికి యత్నించారు. వెంటనే మా స్థలంలోకి ఎందుకు వచ్చారు అని ప్రశ్నించిన మమ్మల్ని పలు విధాలుగా దుర్భాషలడుతు "ఈ స్థలం మాది ఇందులోకి ఎవరైనా అడుగు పెడితే తుపాకితో కాల్చి చంపుతామని'' బెదిరించి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని బాధితులు మీడియా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడారు. ఈ విషయంపై కొన్ని మీడియా ఛానళ్లు తప్పుడు కథనాలు ప్రచురించారని నిజానిజాలు వెలుగులోకి వచ్చిన తరువాతనే ప్రచురించాలని కోరారు.

## బాలాజీ ఎస్టేట్ అధ్వర్యంలో ప్యాడ్స్ పంపిణీ..



తల్లాడ, ఫిబ్రవరి 13 (ప్రజా పాలన న్యూస్): శ్రీ బాలాజీ ఎస్టేట్స్ అండ్ కన్స్ట్రక్షన్ ఖమ్మం వారి సహకారంతో తల్లాడ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లలో విద్యార్థులకు మోటివేషన్ తరగతులుపరీక్ష ప్యాడ్లు వితరణశ్రీ బాలాజీ ఎస్టేట్స్ కన్స్ట్రక్షన్ ఖమ్మం వారి సహకారంతో తల్లాడ మండలంలోని తల్లాడ, అన్నారుగూడెం, కొన్నవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు సోమవారం మోటివేషన్ తరగతులు నిర్వహించారు. ఇంపాక్ట్ ఫౌండేషన్ మోటివేషనల్ స్పీకర్ ఎండి నవాబ్ పాషా తో విద్యార్థులకు అవసరమైన స్టడీ స్కిల్స్, మెమరీ టెక్నిక్స్, గోల్ సెట్టింగ్స్, టైం మేనేజ్మెంట్, తదితర అంశాలపై బోధించి విద్యార్థులకు మంచి మార్కులు సాధించుట మరియు పలు సూచనలు చేశారు, విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లను అందజేశారు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బాలాజీ ఎస్టేట్స్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# జిల్లా అభివృద్ధికి అందరం సమిష్టిగా కృషి చేద్దాం

**జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవ్ రావు**





అసిఫాబాద్ జిల్లా ఫిబ్రవరి 13 (ప్రజాపాలన, ప్రతినిధి) : జిల్లా అభివృద్ధికి అందరం సమిష్టిగా కృషి చేద్దామని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవ్ రావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా నూతన కలెక్టర్ గా బదిలీపై వచ్చిన బొర్కడే హేమంత్ సహదేవ్ రావు ను జిల్లా అదనపు కలెక్టర్లు రాజేశం, చాహత్ బాజ్ పాయి, ఎస్పి. సురేష్, కుమార్, జిల్లా అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి అందరం సమిష్టిగా కృషి చేద్దామని తెలిపారు. అనంతరం కలెక్టరేట్ భవన సముదాయంలోని ధరణి కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఆర్ డి ఓ కార్యాలయంలో పోడు పట్టాల కొరకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అధికారులకు తగు సూచనలు సలహాలు చేశారు. ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా పూర్తిస్థాయి చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి రమేష్, ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్, డిఐఓ.శ్రీధర్ సుమన్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి మణెమ్మ, జిల్లా అధికారులు సురేందర్, కృష్ణమూర్తి, సురేష్, గుణవంత్ రావు, అదనపు ఎస్పి. లు అచ్చేశ్వర్ రావు, భీమ్ రావు, డిఎస్పి ,శ్రీనివాస్, జిల్లా ఎక్సైజ్ జ్యోతి కిరణ్, వివిధ బ్యాంకుల మేనేజర్లు, తహసిల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రాల్లో వచ్చిన దరఖాస్తులను బాధ్యతతో పరిష్కరించాలి

**వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి**



వికారాబాద్ బ్యూరో 13 ఫిబ్రవరి ప్రజాపాలన : మండల కేంద్రాలలో ప్రజావాణికి వచ్చే దరఖాస్తులను అర్థం చేసుకొని పూర్తి బాధ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి తహశీల్దార్లను ఆదేశించారు. ధరణి సమస్యల పరిష్కారం కోసం సోమవారం జిల్లాలోని అందరూ తాసిల్దార్లు, ఆర్ డి ఓ లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోర్టు కేసులు లేని, క్లియర్ టైటిల్, పొజిషన్లో ఉండి ఎలాంటి వివాదాలు లేకుండా ఉన్న ధరణి సమస్యలను తప్పకుండా పరిష్కరించాలని కలెక్టర్ తాసిల్దార్లకు సూచించారు. ధరణి పనుల వల్ల సమస్యలు పరిష్కారం కావాలని, ఇతర సమస్యలు తలెత్తకూడదని అన్నారు. సక్సెషన్ కొరకు డెత్ సర్టిఫికెట్, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ లను అందజేస్తే పరిష్కరించడం జరుగుతుందన్నారు. మోసపూరితంగా పట్టా ఇతరుల పేరుపై మార్పు అయినట్లయితే ఇట్టి సమస్యల పరిష్కారం సివిల్ కోర్టుల పరిధిలో ఉంటుందని తాసిల్దార్ ల పరిధిలో ఉండదని స్పష్టంగా ప్రజలకు తెలియపరచాలన్నారు. అన్ని మండలాల్లో ప్రతి సోమవారం ప్రజావాణి విధిగా నిర్వహించి ప్రజల సమస్యలకు సానుకూలంగా స్పందిస్తూ సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రతి సోమవారం నుండి శనివారం వరకు కలెక్టర్ కార్యాలయంలో సాయంత్రం నాలుగు గంటల నుండి రాత్రి 9 గంటల వరకు అడిషనల్ కలెక్టర్ తో కలిసి ధరణి సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని కలెక్టర్ తెలియజేశారు. తాసిల్దార్ల తమ వద్ద ఉన్న నివేదికలను ఎప్పటికప్పుడు తీసుకొని వచ్చి పరిష్కరించుకోవాలని అన్నారు. పోడు భూముల సమస్యల పరిష్కారానికి రెండు ఆధారాలతో కబ్జాలో ఉన్న వారి వివరాలను వారం రోజులలో జిల్లాస్థాయి కమిటీకి ఆమోదం కొరకు ప్రతిపాదనలు పంపించాలన్నారు. గండిపేట మరో హుస్సేన్ సాగర్ కాకూడదని, మూసి నది ద్వారా మురుగునీరు గండిపేటలో కలవకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా నుండి మూసీ నది ద్వారా గండిపేటకు వెళ్లే వాగులు నాలాలు కబ్జాకు గురి అయినట్లయితే గుర్తించి అట్టి వాటిని వికారాబాద్ ఆర్డిఓ సర్వే అండ్ ల్యాండ్స్ ఏడి లు కలిసి సర్వే నిర్వహించి సరిహద్దు పిల్లర్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ అన్నారు. ఓటరు ఐడి కార్డులు జారీ విషయంలో ఒక మండలం నుండి ఇంకొక మండలానికి ట్రాన్స్ఫర్ కొరకు పోలింగ్ బూత్ ల వారీగా బి ఎల్ ఓ ల ద్వారా వెంటనే క్లియర్ చేయించాలన్నారు. అవసరమైన ఫామ్-7 నోటీసులను ఆర్డీవోల ద్వారా జారీ చేయించి సకాలంలో పనులు పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, వికారాబాద్ తాండూర్ ఆర్డీవోలు విజయ కుమారి, అశోక్ కుమార్ లతో పాటు అన్ని మండలాల తహసిల్దార్లు పాల్గొన్నారు.

# పట్లూర్ హనుమాన్ మందిర్ నిర్మాణానికి 1.20 కోట్లు దాతల విరాళం

**హనుమాన్ మందిర్ ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్ దేవరదేశి అశోక్**





వికారాబాద్ బ్యూరో 13 ఫిబ్రవరి ప్రజాపాలన : హనుమాన్ మందిర్ నిర్మాణానికి 1.20 కోట్ల రూపాయలు దాతల ద్వారా విరాళాలు వచ్చినవని ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్ దేవరదేశి అశోక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగమన శాస్త్ర ప్రకారం వేద పండితుల సహకారంతో శ్రీ హనుమాన్ మందిరం నిర్మాణం చేపట్టామని స్పష్టం చేశారు. ఆదివారం అంగరంగ వైభవంగా వేలాది మంది భక్తులు హనుమంతున్ని భక్తి ప్రపత్తులతో స్మరిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారని వివరించారు. హనుమాన్ మందిర్ ఆలయంలో ధ్వజస్తంభాన్ని జైశ్రీరామ్ జై హనుమాన్ వంటి నినాదాలతో ఏర్పాటు చేశారు. ఆంజనేయం మహావీరం బ్రహ్మ విష్ణు శివాత్మకం తరణార్క ప్రభో శాంతం రామదూతం నమామ్యహం వంటివేద మంత్రోచ్చారణలు ఆలయ ప్రాంగణంలో ప్రతిధ్వనించాయన్నారు. రామస్మరణ ధన్యోపాయం నహి పశ్యామోభతరణే రామ హరే కృష్ణ హరే తవ నామ వదామి సదాన్రు హరే... వేదోద్ధారక విచారమతే సోమకదానవసంహారమే మీనాకార శరీర నమో భక్తం తే పరిపాలయమాం వంటి శ్రీరామచంద్రమూర్తిని భక్తులు కలవడం విశేషం అని అన్నారు.హనుమాన్ మందిర్ నిర్వహణ వ్యవస్థల కొరకు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పట్నం సునీత మహేందర్ రెడ్డి, వికారాబాద్ జిల్లా కేంద్ర గ్రంథాలయం మాజీ చైర్మన్ సనగారి కొండల్ రెడ్డి, మర్పల్లి మండల జెడ్పిటిసి మధుకర్ సహకారం మరువలేనిదని కొనియాడారు. కమలాకర్ పంతులు వారి కుటుంబ సభ్యులు కలిసి శ్రీ ఆంజనేయ స్వామి మందిర నిర్మాణానికి తమ వంతు ఆర్థిక సహకారంగా రూ. 1,51,000 ఇచ్చారన్నారు. వారికీ వారి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. మర్పల్లి మండల పరిధిలోని పట్లూరు గ్రామంలో శ్రీ హనుమాన్ మందిర నిర్మాణానికి గ్రామ ప్రజలే కాకుండా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కూడా ఆర్థిక సహకారం అందజేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఆలయ నిర్మాణ కమిటీ తరపున ధన్యవాదాలు తెలిపారు. ఆలయ నిర్మాణానికి సహకరించిన వారందరికీ శ్రీ హనుమాన్ కృప ఉంటుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్లూరు గ్రామ సర్పంచ్ దేవర దేశి ఇందిర అశోక్ శ్రీశైలం తదితర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# చట్ట సభలలో బీసీలకు రిజర్వేషన్లపై కెసిఆర్ పోరాడాలి



జన్నారం, ఫిబ్రవరి 13, ప్రజాపాలన: చట్టసభలలో బీసీలకు రిజర్వేషన్లు కల్పించుటకై ముఖ్యమంత్రి కేసీఆర్ పోరాడాలని సోమవారం మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలోని సమావేశంలో ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బిసి కులాల పోరాట సమితి కో- కన్వీనర్ మామిడి విజయ్ అన్నారు. ఈ సందర్భంగా నేడు జగిత్యాల జిల్లా కొండగట్టు అంజన్న స్వామి దేవాలయం సందర్శించడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ వస్తున్న సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ తరపున బిసి హక్కులకై పోరాడాలని, అదేవిధంగా కొండగట్టు హనుమాన్ ఆలయ అభివృద్ధి కోసం 100 కోట్లు నిధులు తెలిపినందుకు ముఖ్యమంత్రి గారికి బీసీ అన్ని కుల వర్గాల తరపున ధన్యవాదాలు తెలుపుతున్న మన్నారు. దేశానికి స్వసంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడిచినప్పటికీ చట్టసభలలో అసెంబ్లీలలో, పార్లమెంటులలో బీసీలకు రిజర్వేషన్లు లేకపోవడం వలన వందలాది బీసీ కులాల వారు ఎంపీలుగా, ఎమ్మెల్యేలుగా చట్టసభలలో అడుగుపెట్ట లేక పోతునరన్నారు. గత 75 ఏళ్లుగా పరిపాలన చేస్తున్న కాంగ్రెస్ బిజెపి పార్టీల స్వార్థ సంకుచిత రాజకీయాల వలన ఇలా జరుగుతుందన్నారు. దేశంలో ప్రతి ఉద్యమం వెనుక అగ్రవర్ణాల అండదండలతోనే కార్మికుల రైతు కూలీల రైతుల ఉద్యమాల వలననే హక్కులు సాధించుకోవడం సమస్యలు పరిష్కరించుకోవడం అనేది జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రత్యేక తెలంగాణ ఉద్యమం 2001 లో ప్రారంభించి 2014లో సాధించగలిగారన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వం పటిమ అటువంటిది అన్నారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా జాతీయ స్థాయిలో రాజకీయాలలో మార్పు తీసుకురావడానికి ప్రయత్నించి ముఖ్యమంత్రి కెసిఆర్ టిఆర్ఎస్ పార్టీని బీఆర్ఎస్ పార్టీగా మార్చారన్నారు. అన్ని రాష్ట్రాలలో పార్టీని విస్తరించడానికి సభలు సమావేశాలు నిర్వహించ బోతున్నామన్నారు. తెలంగాణ ప్రజల కోసం రైతుబంధు, రైతు బీమా మొదలగు పథకాలను ప్రచారం చేస్తూ భారతదేశ స్థాయిలో ప్రజల మెప్పు పొందడం కష్టమైన పని వీటికి తోడుగా చట్ట సభలైన అసెంబ్లీ పార్లమెంటులలో బీసీ కులాల వారికి రిజర్వేషన్లు కావాలనే డిమాండ్ ను తీసుకొని ముందుకు వెళితే 60 శాతం బీసీ కులాల జనాభా గల అత్యధిక కులాల వర్గాల వారిని ఆకర్షించి జాతిపితగా అవతరించే అవకాశం అతి సమీపంలో ఉందన్నారు. జాతీయస్థాయిలో బీసీ కులాల వారు చైతన్యవంతులవుతే త్వరలో జాతీయస్థాయిలో మార్పు రాగల అవకాశాలు ముందుగా ఉన్నాయన్నారు. ఈ అవకాశాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ ఉపయోగించుకొని నాయకత్వం వహించడం అయితే బీసీ కులాల రాబోయే ఎన్నికలలో అధికారం పెట్టి ఇచ్చిన అవకాశం లభిస్తుంది అన్నారు. చట్టసభలలో బీసీలకు రిజర్వేషన్లు ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర శాసనసభలలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపిన చరిత్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కలిగి ఉన్నారన్నారు. ప్రస్తుతం ఇదే సమస్యను జాతీయ స్థాయిలో ప్రచారం చేసి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి పరిష్కార మార్గం గగనం చేయాలని బీసీ కులాల వారు కోరుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం తెలంగాణ రాష్ట్ర నాయకులు ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బీసీ సంఘ పోరాట సమితి నాయకులు కే ఏ నరసింహులు, కాసెట్టి లక్ష్మణ్, కొంతం శంకరయ్య, అల్లం లచ్చన్న, అల్లం సాంబయ్య, శ్రావణ్ ప్రవీణ్ అనుముల శీను ఆకుల నరేష్ వెంబడి సత్యం ఆడెపు లక్ష్మీనారాయణ, శ్రీరాముల గంగాధర్, మామిడి విజయ్, అయిలవేణి నరసయ్య, దండవేణి చంద్రమౌళి, సిరవేణి పెద్దిరాజం, మూల భాస్కర్ గౌడ్, జంగం సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆదరణ సేవ ఫౌండేషన్ కి బియ్యం నిత్యవసర సరుకులు పండ్లు బట్టలు వితరణ






మధిర ఫిబ్రవరి 13 ప్రజాపాలన ప్రతినిధి మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవా ఫౌండేషన్ ఆశ్రమంలో వృద్ధులకు లిఎనర్జెటిక్ గ్రూప్స్ స్పాన్సర్ అడ్మిన్ మరియు సోషల్ ఆక్టివిటీస్ నీరు ఠాగూర్ స్నేహ హైదరాబాద్ నుంచి వచ్చి బియ్యం నిత్యవసర సరుకులు పండ్లు నైటీలు లుంగీలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి హరిణి బియ్యం నిత్యవసర సరుకులు పండ్లు బట్టలు అందించిన గ్రూప్ సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## నాణ్యతా కలిగిన వస్తువులను మాత్రమే కొనుగోలు చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ రాజేశం**



ఆసిఫాబాద్ జిల్లా ఫిబ్రవరి13 (ప్రజాపాలన, ప్రతినిధి) :నాణ్యత ప్రమాణాలు, ఐ.ఎస్.ఐ. మార్కు కలిగిన వస్తువులను మాత్రమే కొనుగోలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ రాజేశం అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవనం లో కేంద్ర ప్రభుత్వ పౌరసరఫరాలు, వినియోగదారుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జాతీయ ప్రమాణాల సంస్థ (ఐ. ఎస్. ఐ.) పై జిల్లా అధికారులకు ఏర్పాటుచేసిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వర్,శిక్షకులు రాకేష్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వినియోగదారులు గృహ ఉపకరణాలు, ఎలక్ట్రానిక్ పరికరాలు, ఇతర వస్తువులు కొనుగోలు చేసే సమయంలో నాణ్యత ప్రమాణాలతో పాటు ఐ.ఎస్.ఐ. మార్కును తప్పనిసరిగా పరిశీలించాలని, ఆ దిశగా అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. పరిశ్రమలు, లేబరేటరీలు ఇతర ఉత్పత్తులపై జాతీయ ప్రమాణాల సంస్థ అనుమతులు జారీ చేయడం జరుగుతుందని, బంగారం, వెండి వస్తువులపై ఐ.ఎస్.ఐ మార్కు తప్పనిసరిగా చూడాలని, ఐ ఎస్ ఐ మార్కు లేనిపక్షంలో ఫిర్యాదు చేసేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. కల్తీ ఉన్నట్లయితే వినియోగదారుల ఫోరం ద్వారా నష్టపరిహారం పొందవచ్చుని, వస్తువుల కొనుగోలు సమయంలో నాణ్యత పరీక్షించుకోవాలని తెలిపారు. తయారీదారులు, వినియోగదారుల మధ్య నమ్మకం ఉండాలని, వస్తువుల తయారీలో నాణ్యత పాటించాలని తెలిపారు. జాతీయ ప్రమాణాల సంస్థ అనుమతి జారీ చేసిన వస్తువులను మాత్రమే కొనుగోలు చేసే విధంగా ప్రజలలో అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ సందర్భంగా హైదరాబాదు నుండి వచ్చిన శిక్షకులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా అధికారులకు వివిధ అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

మంగళవారం 14, ఫిబ్రవరి 2023

## కాంగ్రెస్‌ను ఈ భీష్ముడు కాపాడగలరా?

కాంగ్రెస్ చరిత్రలో బుధవారం నుంచి ఒక కొత్త అధ్యాయం ప్రారంభమవనున్నది. 1998 నుంచి కాంగ్రెస్ అధినేత్రిగా ఉన్న సోనియాగాంధీ పార్టీ అధ్యక్ష బాధ్యతలను మల్లికార్జున్ ఖర్గేకు అప్పగించనున్నారు. కాంగ్రెస్ చరిత్రలో ఇది ఒక చెప్పుకోదగ్గ మార్పు అనక తప్పదు. 1991లో భర్త రాజీవ్ గాంధీ చనిపోయిన బాధలో సోనియా పార్టీ పగ్గాలు చేపట్టలేదు. రాహుల్ గాంధీ పార్టీ పగ్గాలు చేపట్టేందుకు పదే పదే నిరాకరించడంతో చేసేది ఏమీ లేక మల్లికార్జున్ ఖర్గేకు బాధ్యతలు అప్పగించాలని సోనియా నిర్ణయించారు. నిజానికి అశోక్ గెహ్లాత్ రాజస్థాన్ ముఖ్యమంత్రి పదవి వదిలి పెట్టి పార్టీ అధ్యక్ష పదవి చేపట్టేందుకు అంగీకరించి ఉంటే ఖర్గేను రంగంలోకి దించాల్సిన అవసరం ఉండేదికాదు. గెహ్లాత్ ముళ్లకిరీటంగా భావించిన పార్టీ అధ్యక్ష పదవిని అంగీకరించేందుకు ఖర్గే సిద్ధమయ్యారు. అపార రాజకీయ అనుభవం, పాలనా సామర్థ్యం ఉన్నప్పటికీ అట్టడుగు వర్గాలకు చెందిన నేతలు ఎప్పటికప్పుడు విధేయత నిరూపించుకుంటూ, ఇచ్చిన పదవులను ప్రసాదంగా కళ్లకు అద్దుకుని నిర్వహించడం, అడిగినప్పుడు ఆ పదవులు వదులుకోవడం తప్ప వారికి వేరే గత్యంతరం ఉండదు. ఆ విధేయతే అత్యున్నత పదవి రాష్ట్రపతి నుంచి మంత్రి పదవులు, పార్టీ అధ్యక్ష పదవులు పొందేందుకు అవకాశాలు కలిగిస్తోంది. దామోదరం సంజీవయ్య, బంగారు లక్ష్మణ్, రాంనాథ్ కోవింద్, ద్రౌపది ముర్ము, మల్లికార్జున్ ఖర్గేలకూ ఇదే సూత్రం వర్తిస్తుంది. జీవితంలో పలు దారుణాలు, అవమానాలు చవిచూసిన నేత ఖర్గే బాల్యంలో బీదర్ ప్రాంతంలో వేలాది రజాకార్లు గ్రామాలపై దాడులు చేసి ప్రజలను ఊచకోత కోసినప్పుడు ఆయన తల్లి, చెల్లెలు ప్రాణాలు కోల్పోయారు. తండ్రితోపాటు తప్పించుకున్న ఖర్గే ఒక మిల్లులో పనిచేసి కష్టపడి చదువు పూర్తి చేశారు. ఆ వెన్వెంటనే కార్మిక నాయకుడుగా ఆయన ఖ్యాతి కెక్కారు. రిపబ్లికన్ పార్టీలో చేరి క్రియాశీలకంగా పనిచేస్తున్న సమయంలో దేవరాజ్ అర్స్ దృష్టిని ఆకర్షించి కాంగ్రెస్ రాజకీయాల్లో ప్రవేశించారు. 1999, 2004, 2013లో ముఖ్యమంత్రి పదవి ఆయనకు సమీపందాకా వచ్చి దక్కకుండా పోయింది. ప్రతీసారీ ఇతర సమీకరణాల వల్ల ఆయనకు ఆ పదవి దక్కలేదు. ఎస్ఎం కృష్ణ, ధరమ్ సింగ్, సిద్దరామయ్యలకు వివిధ సామాజిక కారణాల వల్ల అవకాశం లభించింది. ఖర్గే అవకాశం కోల్పోయిన ప్రతీసారీ అధిష్ఠానం ఆయనకు ఏదో ఒక పదవినిచ్చి సంతృప్తిపరిచింది. చివరకు ఆ రకంగానే ఆయన జాతీయ రాజకీయాల్లోకి వచ్చారు. కావేరీ నదీ జలాల వివాదం నుంచి నటుడు రాజకుమార్ కిడ్నాప్ వరకు ఎన్నో సంక్షోభాలను పరిష్కరించడంలో ఖర్గే కీలక పాత్ర నిర్వహించారు. కేంద్ర, రాష్ట్రాల్లో వివిధ శాఖల్లో మంత్రిగా తన సమర్థత నిరూపించుకున్నారు. హైదరాబాద్ కర్ణాటక ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీని పటిష్ఠంగా నిర్మించడమే కాక, భారతీయ జనతా పార్టీని బలంగా అడ్డుకున్నారు. 2014లో లోక్‌సభ ఎన్నికల్లో కర్ణాటక అంతటా మోదీ ప్రభంజనం వీచినా ఆయన హైదరాబాద్– కర్ణాటక ప్రాంతంలో బిజెపిని బలంగా ఢీకొన్నారు. లోక్‌సభకు కేవలం 44 మందే కాంగ్రెస్ నుంచి ఎన్నికైనప్పటికీ పార్టీ నేతగా మోదీ ప్రభుత్వాన్ని అడుగడుగునా అడ్డుకుని పార్టీ ఉనికిని చాటారు. దీనితో 2019లో మోదీ– అమిత్ షాలు ఈ ప్రాంతంపై ప్రత్యేక దృష్టిసారించి ఖర్గేను ఆయన జీవితంలో తొలిసారి ఓటమి చవిచూసేలా చేశారు. ఆ ప్రాంతంలోకి బిజెపి చొచ్చుకురావడం మోదీ–షాల వ్యూహరచనకు సంకేతం. అయినప్పటికీ కాంగ్రెస్ ఖర్గేను వదిలిపెట్టకుండా రాజ్యసభలో పార్టీ నేతను చేయడం, ఇప్పుడు పార్టీ అధ్యక్షుడిని చేయడం యాదృచ్ఛికంగా జరిగింది కాదు. అనేక మంది సీనియర్ నేతలు వెళ్లిపోయినా పట్టించుకోని గాంధీ కుటుంబం 80 ఏళ్లు దాటిన ఖర్గేకు ఎంతో విలువనిచ్చింది. కేవలం ఇది విధేయతను దృష్టిలో ఉంచుకుని తీసుకున్న నిర్ణయం కూడా కాకపోవచ్చు. హైదరాబాద్ – కర్ణాటక ప్రాంతంతో పాటు మొత్తం కర్ణాటకలో కాంగ్రెస్‌కు సానుకూల పవనాలు వ్యాపించేలా చేయడంలో ఖర్గే కీలక పాత్ర పోషిస్తారని కాంగ్రెస్ వర్గాలు ఆశిస్తున్నాయి. కాంగ్రెస్‌కు ఖర్గే కంటే ఉత్తమ నేత మరొకరు లభించరని తేలిన తర్వాతే ఆయనకు పగ్గాలు కల్పించాలని గాంధీ కుటుంబం నిర్ణయించింది. యుక్త వయస్సులో దేవరాజ్ అర్స్‌తో పాటు తిరుగుబాటు చేసిన నేపథ్యం ఉన్నప్పటికీ ఎనిమిది పదుల వయస్సులో ఉన్న ఖర్గే అలాంటి ఆలోచనలు పెట్టుకునే అవకాశాలు లేవు. గత పదేళ్లుగా ఆయన పార్లమెంట్‌లో గాంధీ కుటుంబానికి తలలోనాలుకలా వ్యవహరిస్తూ వారి వ్యూహాలకు అనుగుణంగా పార్టీని నడిపారు. పలుసార్లు రాహుల్ గాంధీయే తన నాయకుడని, ఆయనను ప్రధానమంత్రి చేయడమే తన ధ్యేయంగా ప్రకటించిన ఖర్గే కాంగ్రెస్ సంస్కృతిని నరనరానా జీర్ణించుకున్నారు. అధికారం కోసం ఎటువంటి అకృత్యాలకైనా పాల్పడే కాంగ్రెస్ నేతల గురించి ఖర్గేకు వేరే చెప్పనవసరంలేదు. ఆయనకే ఆయన నియోజకవర్గంలో వెన్నుపోట్లు ఎదురయ్యాయి. రెండు రోజులకోసారి ఢిల్లీకి పనిగట్టుకునివచ్చే అసమ్మతివాదుల విషయంలో ఖర్గేకున్నంత అనుభవం మరొకరికి లేదు. ఇక బిజెపి మూలాలు ఖర్గేకు తెలిసినంత మరే నేతకూ తెలియకపోవచ్చు. ఈ పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడం, రాజస్థాన్, కర్ణాటక, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో అంతర్గత కుమ్ములాటలు నివారించడం, నేతలను బుజ్జగించడం, జీ–23 పేరిట నేతలు వేరు కుంపట్లు నడపడం, ఇతర పార్టీలకు నేతలు ఫిరాయించకుండా చూడడం ఖర్గే ముందున్న బాధ్యతలు. ఖర్గే అధ్యక్ష పదవికి నామినేషన్ వేయడానికి ముందు రాహుల్ ఆదేశాల ప్రకారం రాజస్థాన్ వెళ్లి ముఖ్యమంత్రిని మార్చాలని ప్రయత్నించారు. కానీ ఆయనను పార్టీ ఎమ్మెల్యేలెవరూ కలుసుకునేందుకు సిద్ధపడకపోవడం, సిఎల్‌పి సమావేశానికి హాజరు కాకపోవడం వంటి విషాద పరిణామాలను ఎదుర్కోవాల్సి వచ్చింది. ఇప్పుడు పార్టీ అధ్యక్షుడైన తర్వాత ఆయన ఇలాంటి అగ్నిపరీక్షలు ఎన్నో ఎదుర్కోవాల్సి ఉంటుంది. గత ఎనిమిదేళ్లలో సోనియా, రాహుల్ హయాంలోనే దాదాపు 200 మంది ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలు పార్టీని వదిలిపెట్టారు. బిజెపి ప్రలోభాలకు గురై పిసిసి అధ్యక్షులు, సిఎల్‌పి నేతలు, చీఫ్ విప్‌లు కూడా ఫిరాయించారు. పార్టీ తరపున పోటీ చేయాల్సిన వందలాది అభ్యర్థులు, నేతలు కాంగ్రెస్‌కు తిలోదకాలు సమర్పించారు. గులాంనబీ ఆజాద్, కపిల్ సిబాల్, జ్యోతిరాదిత్య సింధియా, ఆర్‌పిఎన్ సింగ్, రీటా బహుగుణ ఇలా ఎందరో నేతల గురించి చెప్పనక్కర్లేదు. సోనియా, రాహుల్ గాంధీలకే ఇట్లాంటి విషమ పరిస్థితి ఎదురైనప్పుడు ఖర్గే ఈ పరిస్థితిని ఎలా ఎదుర్కోగలరా అన్నది ప్రధాన ప్రశ్న. పార్టీ కార్యకర్తలు, నేతలకు అందుబాటులో ఉంటూ గాంధీ కుటుంబంతో పాటు అందర్నీ సంప్రదించి, ఒప్పించగలిగిన శక్తి ఉన్నందువల్ల ఖర్గే ఈ ప్రశ్నకు పరిష్కారాలు సాధించే అవకాశం లేకపోలేదని అనేకమంది కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు. ఢిల్లీకి వచ్చే వివిధ నేతలను కలుసుకునేందుకు పార్టీనేతలెవరూ ఇప్పుడు అందుబాటులో లేరు. రాహుల్ గాంధీ పూర్తిగా విశ్వసించే కేరళ నేత కేసి వేణుగోపాల్‌ను కలుసుకోవడమే అతికష్టమైన పనిగా భావిస్తున్నారు. గతంలో వివిధ రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులను ఏఐసిసి కార్యాలయంలో కలుసుకోవడం సులభంగా ఉండేది.

# ఉపాధి గురించి ఏం చెబుతారు మోడీజీ?




ప్రజల జీవితాలు, వారి జీవనోపాధులపై 2023–24 సంవత్సరం కేంద్ర బడ్జెట్ పెద్ద దాడి చేసింది. ప్రజలకు నేరుగా ఆర్థిక ప్రయోజనాలు అందించగల పథకాలు, కార్యక్రమాలపై వ్యయాన్ని దేశవ్యాప్తంగా తగ్గించివేశారు. అయితే, విస్మరించిన అంశాలు పెద్దవి, మరింత ఆందోళనకరమైనవి. ప్రజలు ఎదుర్కొనే కీలక సమస్యలను నిర్లక్ష్యం చేయడమో లేదా పట్టీపట్టనట్టు వ్యవహరించడమో చేశారు. వీటిలో ముఖ్యంగా యువతలో పెరుగుతున్న నిరుద్యోగ సమస్య వుంది. భారతదేశ జనాభాలో పనిచేయగలిగే యువత ఎక్కువగా వుందని గొప్పగా చెప్పుకునే అంశాన్ని ఇది నేరపూరితంగా నాశనం చేసింది.

గత 41 మాసాలుగా, నిరుద్యోగిత 7 శాతానికి పైగానే నమోదవుతూ వస్తోంది. ఒక్కోసారి అంతకంటే ఎక్కువే వుంటోందని సిఎంఐఇ సర్వే డేటా తెలిపింది. పట్టణ ప్రాంతాల్లో నిరుద్యోగం నిరంతరంగా అధికంగానే వుంటోంది. 8–10శాతం మధ్య నమోదవుతోంది. ఇది ఏ మాత్రమూ ఆమోదయోగ్యం కాని అధిక రేటు. ప్రభుత్వ ఉదాసీనత, నిర్లక్ష్య ధోరణితో ఇదిలాగే స్థిరంగా కొనసాగుతూ వస్తోంది. గత మూడేళ్ళలో చూసినట్లైతే, మొత్తంగా ఉద్యోగుల సంఖ్య స్తబ్దుగా వుంది. కరోనా మహమ్మారికి ముందు అంటే 2020 జనవరిలో 41.1 కోట్ల ఉద్యోగులు వుంటే 2023 జనవరి నాటికి కూడా 40.9 కోట్ల మంది వున్నారు. ఇదిలా వుండగా, ఇదే కాలంలో, కార్మిక ప్రాతినిధ్యం రేటు (పనిచేయగలిగే వయసులో వున్న వారి జనాభా వాటా అంటే పని చేయడమో లేదా ఉద్యోగాలు చూసుకుంటున్న వారి సంఖ్య) 42.9 శాతం నుండి 39.8 శాతానికి క్షీణించింది. ఈ విభిన్నమైన చర్యలు భయంకరమైన, బాధాకరమైన స్థితి గురించి మాట్లాడుతున్నాయి–జనాభా పెరుగుతున్నా ఉపాధి చేసే వారి సంఖ్య పెరగడం లేదు. పైగా కార్మిక ప్రాతినిధ్య రేటు తగ్గిపోతోందంటే మరింతమంది నిరాశా నిస్పృహలకు గురవుతున్నారని, లేబర్ మార్కెట్ నుండి బయటకు వెళ్ళిపోతున్నారని అర్ధమవుతోంది. జీవన ప్రమాణాలు క్షీణిస్తున్నాయని తెలుస్తోంది. అయితే, ఏడాదికి రెండు కోట్ల చొప్పున ఉద్యోగాలు సృష్టించబడతాయని లేదా దాదాపు 10 లక్షల వరకు కేంద్ర ప్రభుత్వ ఖాళీలు త్వరలో భర్తీ చేయబడతాయని ప్రభుత్వం, ప్రధాని ప్రజలకు హామీ ఇస్తున్నారు. అందువల్ల, రాబోయే సంవత్సరానికి ద్రవ్య విధానాన్ని నిర్దేశించిన కేంద్ర బడ్జెట్‌లో...కనీసం ఈ ఉద్యోగాల సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు కొన్ని చర్యలనైనా ప్రకటిస్తారని ఆశించడం సహేతుకవే. దీనికి భిన్నంగా, నిరుద్యోగితను ఎదుర్కొంటున్న వారికి కొంత ఉపశమనాన్ని కలిగించే ప్రస్తుతమున్న పథకాల్లో కొన్నింటికి నిధులను తగ్గించివేశారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎస్) నిధులను 33 శాతం తగ్గించేశారు. 2022–23 (సవరించిన అంచనాల ప్రకారం)లో రూ.89,400 కోట్లు ఖర్చు పెట్టగా, 2023–24 సంవత్సరానికి రూ.60 వేల కోట్లకు కుదించేశారు. అలాగే, జాతీయ ఉపాధుల కార్యక్రమం (నేషనల్ లైవ్‌లీహుడ్స్ మిషన్) నిధులు కూడా గతేడాది బడ్జెట్ కేటాయింపులతో పోలిస్తే గణనీయంగా తగ్గిపోయాయి. ప్రత్యక్ష ఉపాధి పథకాల్లో ఈ కోతలతో పాటు....ఉద్యోగాలు సృష్టించబడతాయనుకున్న గ్రామీణ గృహ నిర్మాణ పథకం, స్వచ్ఛ భారత్ మిషన్, ఇతర సంక్షేమ పథకాలకు కూడా కోత పడింది. ఆచరణలో ఐసిడిఎస్ నిధుల్లో పెరుగుదల లేదు. అంటే మంజూరైన అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్ల పోస్టుల్లో 2.4లక్షల ఖాళీలు ఈ ఏడాది కూడా అలాగే కొనసాగుతాయని అర్ధమవుతోంది. అలాగే ఇతర పథకాలకు మరీ ముఖ్యంగా చెప్పాలంటే ఇతర విభాగాలు, మంత్రిత్వ శాఖలకు సంబంధించినంతవరకు ఇదే పరిస్థితి నెలకొంది.

ఈ బడ్జెట్‌లో ఉపాధి కల్పనా సామర్థ్యాల గురించి, గత విధానాల గురించి అనేక అసత్యాలను ప్రచారం చేయడంలో ప్రభుత్వం, దాని కీలక బాధ్యులు తలమునకలై వున్నారు. ఉద్యోగాలను సృష్టించగల మూల ధన వ్యయం కోసం మోడీ ప్రభుత్వం మరిన్ని మొత్తాలను కేటాయిస్తోందనేది వాటిల్లో ఒకటి. అయితే మౌలిక వసతుల కల్పన కోసం ఖర్చు పెట్టే దానికన్నా సామాజిక కేటాయింపులకు అంటే విద్య లేదా వైద్యం వంటి రంగాలపై ఖర్చు చేసినట్లైతే ఒక యూనిట్ ఖర్చుకు వచ్చే ఉద్యోగాలు మరిన్ని ఎక్కువగా వుంటాయన్నది ఇక్కడ అందరూ అంగీకరించగలిగిన, సుస్పష్టమైన వాస్తవంగా వుంది. అలాగే, మోడీ హయాంలో, విదేశీ యంత్రాల వంటి వాటిని మరింతగా దిగుమతి చేసుకోవడంలో మూల ధన వ్యయం ఇమిడి వుంది. అంటే దేశీయ ఉత్పత్తి, స్థానిక ఉద్యోగాలను పణంగా పెట్టి మూల ధన వ్యయంతో చేసుకునే దిగుమతులు పెరుగుతాయి.

పరిశ్రమలకు బ్యాంక్ రుణాలను సులభతరం చేయడం వల్ల ఉత్పాదక సామర్థ్యాలు విస్తృతమవుతాయని అంటే మరిన్ని ఉద్యోగాల సృష్టికి దారి తీస్తుందనేది మరో కట్టుకథ. గత కొన్నేళ్ళ అనుభవాలను చూసినట్లైతే కార్పొరేట్ రంగానికి ఇస్తున్న పలు రాయితీలు, మినహాయింపులు, సులభతరమైన రీతిలో రుణాలను అందించినా మరిన్ని ఉద్యోగాలు సృష్టించడంలో విఫలమయ్యాయి. కరోనా మహమ్మారి నెలకొన్న రెండేళ్ళలో లిస్టెడ్ కంపెనీల లాభాలు రికార్డు స్థాయిలో నమోదయ్యాయి. కానీ ఉపాధి కల్పన మాత్రం నిరాశపరిచే రీతిలోనే వుంది. ఇందుకు కారణమేంటనే వివరణ ఇవ్వడం చాలా తేలిక. నిరుద్యోగిత, తక్కువ ఆదాయాల కారణంగా ప్రజల్లో కొనుగోలు శక్తి తగినంతగా లేకుండా పోయింది. దానివల్ల వస్తువులు, సేవలకు డిమాండ్ తగ్గింది. అయితే రాయితీలు లేదా రుణాలనేవి ఉత్పత్తిని మరింత విస్తరించడానికి, మరింతమంది కార్మికులను తీసుకోవడానికి పరిశ్రమల యజమానులను ప్రలోభపెడతాయి. ఇటువంటి యజమానులకు ప్రభుత్వం రుణాల రూపంలో ఇచ్చే డబ్బంతా వారి లాభాల మార్జిన్‌ను మెరుగుపరుచుకోవడానికే ఉపయోగపడుతుంది. మొట్టమొదటగా పెద్ద నోట్ల రద్దు, ఆ తర్వాత జిఎస్‌టి దెబ్బ, అటుపై కరోనా మహమ్మారి ఇలా వరుస దెబ్బలతో తీవ్రంగా ధ్వంసమైన సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల రంగం (ఎంఎస్ఎంఇ) గురించి ఏం చెప్పుకోవాలి? ప్రస్తుత బడ్జెట్‌లో హామీ ఇచ్చిన తరహాలో ఈ రంగానికి సులభంగా రుణాలు అవసరం లేదా? భారతదేశంలో 6.33 కోట్ల ఎంఎస్ఎంఇల్లో 6.30 కోట్లు (99 శాతం) సూక్ష్మ సంస్థలే. 3.31 లక్షలు చిన్న తరహా యూనిట్లు, కేవలం 5వేలు మాత్రమే మధ్య తరహా సంస్థలు. సూక్ష్మ సంస్థల్లో దాదాపు 11 కోట్ల కార్మికులు వున్నారు. చిన్న తరహా సంస్థల్లో 32 లక్షల మంది వున్నారు. మధ్య తరహా సంస్థల్లో కేవలం 2 లక్షల కార్మికులే వున్నారు. కాబట్టి, ఎక్కువ ఉపాధిని సృష్టించేది సూక్ష్మ సంస్థలే. వీటికి నిధులు అవసరం. ఎంఎస్ఎంఇ రంగానికి ఉద్దేశించిన రుణంలో చాలా భాగం మధ్యతరహా సంస్థలకు వెళ్ళిపోతోంది. 2022 ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంలో ఎంఎస్ఎంఇలకు ఇచ్చే రుణాలు చాలా తీవ్రంగా పెరిగాయి. చిన్న, మధ్య తరహా సంస్థలకు కలిపి రూ.2.57 లక్షల కోట్లు రుణాలు ఇవ్వగా, సూక్ష్మ సంస్థలకు కేవలం రూ.68.9 వేల కోట్లు మాత్రమే దక్కాయి. దీనంతటిని బట్టి స్పష్టమయ్యేదేమిటంటే నయా ఉదారవాద సిద్ధాంతం మత్తులో పడి మోడీ ప్రభుత్వ కళ్లుమూసుకుపోయాయి. బడా పెట్టుబడిదారుల–దేశీయ, విదేశీ–మీద అది పూర్తిగా ఆధారపడుతున్నది. వారిని ప్రోత్సహిస్తే ఆర్థిక వ్యవస్థకు వారే ఊపు తెస్తారని, ఉద్యోగ అవకాశాలు వాటంతటవే పెరిగిపోతాయన్నట్టుగా వ్యవహరిస్తున్నది. అసంభవమైన 'ట్రికిల్ డౌన్' సిద్ధాంతంపై దానికున్న నమ్మకమే ఉద్యోగ సంక్షోభ పరిష్కారంపై దృష్టి పెట్టకుండా దాని చేతులు కట్టిపడేస్తున్నది. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం తన విధానాలను సమూలంగా మార్చుకునేలా చేయడమో లేక వచ్చే ఎన్నికల్లో దానిని విసిరికొట్టడమో చేయాల్సిన అవసరముంది.

# పుస్తకాల పండుగ

గొప్ప గొప్ప వారందరూ గొప్ప పుస్తకాలు చదివినవారే...అంటారు. జాన్ రస్కిన్ 'అన్ టు దిస్ లాస్ట్' పుస్తకం గాంధీ, టాల్‌స్టారుల జీవితాన్ని ప్రభావితం చేసింది. ఈ పుస్తకం చదవక ముందు గాంధీ వేరు, చదివిన తర్వాత గాంధీ వేరు. 'ఈ పుస్తకంలోని భావాలు దీపంలా నాలో వెలుగుని ప్రసారం చేశాయి. సర్వోదయాన్ని నాకు బోధించాయి' అని గాంధీ తన ఆత్మకథలో రాసుకున్నారు. ప్లేటో రాసిన 'రిపబ్లిక్', అరిస్టాటిల్ రాసిన 'పాలిటిక్స్', కారల్‌మార్క్స్ 'కాపిటల్' ప్రపంచాన్ని ప్రభావితం చేసిన గ్రంథాలు. డార్విన్ 'ఆరిజన్ ఆఫ్ స్పీసిస్' ప్రకృతి శాస్త్రంలో, మనిషి ఆలోచనా ధోరణిలో విప్లవం తెచ్చింది. 'వసుచరిత్ర' పుస్తకమంటే తనకు ప్రాణమంటారు కందుకూరి వీరేశలింగం. 'పుస్తకాలు మహా మనుషుల మస్తకాలు' అంటాడు కొడవటిగంటి తన 'చదువు' నవలలో. యువల్ నోవా హరారీ అనే ఇజ్రాయిల్ చరిత్రకారుడు రాసిన ప్రముఖ గ్రంథం 'సెపియన్స్ (మానవులు)'. మానవ జాతుల గురించి వివరించే ఈ పుస్తకాన్ని ప్రపంచవ్యాప్తంగా అత్యధికులు చదివారు. చదవాల్సిందిగా సూచించారు. మేధావుల ఆలోచనలకు మనకున్న సాక్షి పుస్తకం. మానవ జీవన సాంస్కృతిక పరిణామ క్రమంలో పుస్తకాలు పోషించే పాత్ర అనిర్వచనీయం. 'ఈ ప్రపంచంలోకెల్లా అత్యంత అదృష్టవంతులు ఎవరైనా వున్నారంటే... పుస్తక పఠనం ద్వారా సంపూర్ణ ఆనందాన్ని పొందినవారే' అంటాడో తెలుగు నవలా రచయిత. పుస్తకం అంటే... కాగితాల దొంతరలు కాదు... మనిషిని మరో లోకంలోకి తీసుకెళ్లే శాటిలైట్. మనిషికి ఆకాశమంత ఆత్మవిశ్వాసాన్నిచ్చేది... మహనీయుల భావజాలాన్ని, వారి వ్యక్తిత్వాన్ని మన కళ్ల ముందు ఆవిష్కృతం చేసేది పుస్తకమే. సాంకేతికంగా ఎంత అభివృద్ధి జరిగినా, ఎన్నటికీ మారనిది పుస్తకం. టీవీ సీరియళ్లు, ఓటీటీ సినిమాలు, వెబ్ సిరీస్‌లు, మొబైల్, ఇంటర్నెట్, సోషల్ మీడియా వంటివి విలువైన సమయాన్ని హరించివేస్తున్నాయి. పుస్తక పఠనానికి దూరం చేస్తున్నాయి. 'ఇమ్ముగ చదువని నోరు.. కుమ్మరి మన్ను తవ్వినట్టి గుంటర సుమతీ' అంటాడు బద్దెన. పుస్తక పఠనం, సమాజ అధ్యయనం.. ఈ రెండింటి మేలుకలయిక వల్ల ఎందరో సామాన్యులు అసామాన్యులుగా చరిత్రకెక్కారు. సాంకేతికత పెరిగిన ఈ కాలంలో కూడా పుస్తకం తన ప్రాధాన్యతను నిలుపుకుంటూనే వుంది. 'చిరిగిన చొక్కా అయినా తొడుక్కో... కానీ, ఓ మంచి పుస్తకం కొనుక్కో' అంటారు కందుకూరి. ఇప్పుడీ ప్రస్తావన ఎందుకంటే... ఫిబ్రవరి 9 నుంచి 19 వరకు విజయవాడలో పుస్తకాల పండుగ. ఈ పండుగ ఎక్కడ జరిగినా పుస్తక ప్రేమికులకు పసందైన విందే. ఆదియుగమైనా, ఆధునిక యుగమైనా జ్ఞాన సముపార్జనకు పుస్తక పఠనం ముఖ్య సాధనం. వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడుతుంది. చాంధస, మూఢ విశ్వాసాల సంకెళ్ల నుంచి విముక్తి కలిగిస్తుంది. పుస్తక పఠనం జ్ఞాపకశక్తిని, పద సంపత్తిని పెంచుతుంది. 'కదిలేది కదిలించేది/ మారేది మార్పించేది/ పాడేది పాడించేది/ మునుముందుకు సాగించేది/ పెనునిద్దర వదిలించేది/ పరిపూర్ణపు బ్రతుకిచ్చేది' పుస్తకమే. తరగతి గదిలో ఉపాధ్యాయుడు బోధించే విద్యకు... ఆన్‌లైన్ విద్య ఎలాగైతే ప్రత్యామ్నాయం కాజాలదో, అలాగే, ఏ సాంకేతికతా పుస్తకానికి ప్రత్యామ్నాయం కాలేదు. పెరిగిన సాంకేతికత వల్ల ఆన్‌లైన్‌లో కొన్ని అరుదైన పుస్తకాలు దొరకొచ్చు. ఇతర దేశాల్లోని సాహిత్యాన్ని అధ్యయనం చేసే అవకాశం వుండొచ్చు. కానీ, అందుబాటులో వున్న పుస్తకాన్ని కొనుక్కుని చదువుకోవడం, భద్రపర్చుకుని తర్వాతి తరానికి అందించడం అనే ప్రవాహానికి మిగతావేవీ ప్రత్యామ్నాయం కాదు. లండన్‌కి చెందిన ఆన్ మోర్గాన్ అనే పాత్రికేయురాలి బుక్‌షెల్ఫ్‌లో సుమారు 20 ఏళ్ల గొప్ప కలెక్షన్ వుంది. అవన్నీ ఇంగ్లీష్, నార్త్ అమెరికన్ పుస్తకాలే. ఇన్నేళ్లలో ఒక్క విదేశీ పుస్తకమైనా చదవలేకపోయాననే అనుకుంది. ఐరాస గుర్తింపు పొందిన 193 దేశాలకు చెందిన ఒక్క పుస్తకమైనా చదవాలని, అది కూడా ఒక్క ఏడాదిలోనే చదవాలని సంకల్పించుకుంది. అలాంటి ఒక ఉక్కు సంకల్పం వుండాలి. జీవితాన్ని ఉత్సాహంగా గడపాలంటే... ఇంట్లో పుస్తకాలుండాలి. 'కొన్ని పుస్తకాలు రుచి చూడాలి. కొన్నింటిని మింగేయాలి. మరికొన్నింటిని నమిలి జీర్ణం చేసుకోవాలి' అంటాడు ప్రముఖ రచయిత బేకన్. పుస్తకాలు చదవడం అలవాటుగా మారాలి. ఈ పుస్తక పండుగను సద్వినియోగం చేసుకోవాలి. పిల్లలకూ అలవాటు చెయ్యాలి. సమాజంలోని అనేక రుగ్మతలకు ఇదే సరైన ఔషధం.

## మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక ఆర్టీసీ బస్సులు ఏర్పాటు డిపో మేనేజర్ దేవదానం



మధిర రూరల్ ఫిబ్రవరి 13 ప్రజాపాలన ప్రతినిధి నియోజవర్గ పరిధిలో ఈనెలఫిబ్రవరి 18వ తేదీన మహాశివరాత్రి వేడుకల సందర్భంగా ఖమ్మం జిల్లా మధిర పట్టణంలోని ఆర్టీసీ డిపో నుండి అటు వైరా మండలం స్నానాల లక్ష్మీపురం జాతరకు ఇటు మధిర నుండి కూడేల్లి తిరునాళ్లకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు ఆర్టిసి డిపో మేనేజర్ దేవదానం సోమవారం నాడు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. భక్తుల రద్దీకి అనుగుణంగా అదనపు బస్సులను నడపనున్నట్లు తెలియజేశారు జ


## కామ్రేడ్ బెజవాడ రవిని పరామర్శించిన ప్రజావైద్యశాల వైద్యులు, నాయకులు



మధిర ఫిబ్రవరి 13 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో సోమవారం నాడు కామ్రేడ్ బెజవాడ రవిని పలువురు వైద్య నాయకుల ఆయన ఆరోగ్యం పట్ల పరామర్శించిన ప్రముఖ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం నతీష్ వారి ఆరోగ్యం వట్ల విషయాలు తెలుసుకొనిగుండెపోటుకు గురిఅయి హైదరాబాద్ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది మున్సిపాలిటీ పరిధిలోని జిలుగుమాడులోని తన స్వగృహంలో విశ్రాంతి తీసు కొంటున్న సీపీఐ నాయకులు బెజవాడ రవి బాబును పరామర్శించి త్వరగా పూర్తిగా కోలుకోవాలని విషెస్ చెప్పిన ప్రజావైద్యశాల వైద్యులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, డాక్టర్ వాసిరెడ్డి సతీష్ టీడీపీ నాయకులు మైనీడి జగన్మోహన్ రావు శ్యామారావు సంగయ్య , వామపక్ష నాయకులు కాంగ్రెస్ నాయకులు

## 1.20 కోట్ల నిధులతో మన ఊరు మన బడి అభివృద్ధి

**పులుమద్ది గ్రామ సర్పంచ్ తిమ్మాపురం మాధవరెడ్డి**



వికారాబాద్ బ్యూరో 13 ఫిబ్రవరి ప్రజాపాలన : 1.20 కోట్ల నిధులతో మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి పనులను ముమ్మరంగా కొనసాగిస్తున్నామని పులుమద్ది గ్రామ సర్పంచ్ తిమ్మాపురం మాధవరెడ్డి అన్నారు. సోమవారం గ్రామ సర్పంచ్ ప్రజా పాలన బ్యూరో రిపోర్టర్ తో మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలకు 4.30 లక్షలు, ఉర్దూ మీడియంకు 2.40 లక్షలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 42 లక్షలు, 32 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని వివరించారు. అందులో భాగంగా కిచెన్ షెడ్, మూత్రశాలలు, మరుగుదొడ్లు, ప్రహరీ గోడ, మరమ్మతులు, సంపు నిర్మాణం, డైనింగ్ హాల్, పాఠశాల భవనంపై ప్రహరీ గోడ నిర్మాణం వంటి పనులను చేపడుతున్నామని తెలిపారు. అంగన్వాడి భవనాన్ని 9 లక్షలతో నిర్మించామని స్పష్టం చేశారు.

## బీరుపూర్ మండల్ ప్రెస్ అధ్యక్షులుగా గొడిసెల రమేష్



బీరుపూర్, ఫిబ్రవరి 13 (ప్రజపాలన ప్రతినిధి):బీరుపూర్ మండల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా గొడిసెల రమేష్ ఎన్నికయ్యారు. జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుడూరి శోభన్ ఆధ్వర్యంలో సోమవారం రోజున నిర్వహించిన ఎన్నికల్లో మండల ప్రధాన కార్యదర్శిగా సాతర్ల మహేష్ ఉపాధ్యక్షులుగా గుమ్మడి రమేష్ చింత కృష్ణ సంయుక్త కార్యదర్శిగా చీర్నేని శ్రీనివాస్ తోట నరేందర్ కోశాధికారిగా పురంశెట్టి శ్రీనివాస్ ఆర్గనైజింగ్ సెక్రెటరీగా అడెపు రవీందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులుగా సుంకరిపెల్లి రవీందర్ అక్కినపెల్లి వేణుగోపాల్ పాత్రికేయులు శనిగారపు రవీందర్ శనిగారపు రాజేష్ పొకల్కర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.


# ధర్మాపూర్ గ్రామాభివృద్ధికి సహకరించిన ఎమ్మెల్యే ఆనందుకు కృతజ్ఞతలు

**పీలారం నుండి ధర్మాపూర్ మీదుగా 2.54 కోట్ల నిధులతో 7 కి.మీ. రోడ్డు నిర్మాణం**

**ఎమ్మెల్యే చొరవతో విద్యుత్ సమస్యలు పరిష్కారం**

**స్వయం పాలనకు ఏర్పడిన నూతన జిపి**

**ధారూర్ మండల మాజీ ఉపాధ్యక్షుడు పట్లోళ్ల బుచ్చిరెడ్డి**



వికారాబాద్ బ్యూరో 13 ఫిబ్రవరి ప్రజాపాలన : ధర్మాపూర్ గ్రామాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నామని ధారూర్ మండల మాజీ ఉపాధ్యక్షుడు పట్లోళ్ల బుచ్చిరెడ్డి ప్రజాపాలన బ్యూరో రిపోర్టర్ తో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన పథకం కింద రెండు పాయింట్ ఐదు నాలుగు కోట్ల నిధులతో ఏడు కిలోమీటర్ల రోడ్డు నిర్మాణం చేపడుతున్నామని స్పష్టం చేశారు. వికారాబాద్ మండల పరిధిలోని పీలారం గ్రామం నుండి ధారూర్ మండలంలో గల ధర్మాపూర్ గ్రామం మీదుగా 7 కి.మీ. సిసి రోడ్లు, బిటి రోడ్లు నిర్మిస్తున్నామని చెప్పారు. ధర్మాపూర్ గ్రామంలో అంతర్గత రోడ్ల నిర్మాణానికి వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ తన నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుండి 10 లక్షలు ఆర్థిక సహకారం చేశారని గుర్తు చేశారు. గ్రామంలో, పొలాలలో వేలాడుతున్న విద్యుత్ తీగలను ఎమ్మెల్యే చొరవతో సరిచేసినందుకు కృతజ్ఞతాభి వందనాలు తెలిపారు. మున్నూరు సోమారానికి అనుబంధ గ్రామంగా ధర్మాపూర్ గ్రామం ఉండేదని అన్నారు. సీఎం కేసీఆర్ ఆలోచన దృక్పథంతో 500 జనాభా గల గ్రామాన్ని ప్రత్యేక గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. భవిష్యత్తులో ధర్మాపూర్ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయుటకు రాత్రింబగళ్లు కృషి చేస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. ధర్మాపూర్ గ్రామాన్ని పారిశుద్ధ్యరహిత గ్రామంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ధర్మాపూర్ గ్రామాభివృద్ధికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందజేస్తున్న వికారాబాద్ ఎమ్మెల్యేకు గ్రామ ప్రజలు తోడునీడగా నిలుస్తారని చెప్పారు. ధర్మాపూర్ గ్రామ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పట్లోళ్ల మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ఏ సమస్యలు ఉన్నా వెంటనే నా దృష్టికి తెస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా కల్పించారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెడుతున్న ప్రతి సంక్షేమ పథకాన్ని పూసగుచ్చినట్లుగా ప్రజలకు అవగాహన కల్పిస్తామని వివరించారు. గ్రామ ప్రజలు టిఆర్ఎస్ పార్టీకి తోడునీడగా ఎల్లప్పుడూ ఉంటారని ఆకాంక్షించారు.

## సర్పంచుల సమస్యలను పట్టించుకోని బి ఆర్ ఎస్ పార్టీ చర్చలకు ఎక్కడైనా సిద్ధం: కాంగ్రెస్ పార్టీ



మధిర రూరల్ ఫిబ్రవరి 13 ప్రజాపాలన ప్రతినిధి మండలం పరిధిలో అనేకమంది సర్పంచులు ఇబ్బంది పడుతూ వారి సమస్యలపై మాట్లాడకుండానిన్న కొంతమంది బి.ఆర్.ఎస్. పార్టీ సర్పంచులు పెట్టినటువంటి ప్రెస్ మీట్ ఏ విధంగా ఉంది అంటే లికొండనాలుక .మందు వేస్తే ఉండ నాలుకా ఊడిందిలి అన్నట్టు ఉంది అసెంబ్లీలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క సర్పంచుల సమస్యలపై మాట్లాడి సర్పంచుల ఆత్మహత్యలను ఆపాలి అని అడిగితే మధిర మండలంలో సిద్ధినేనిగూడెం గ్రామంలో ఏర్పడినటువంటి కొత్త పంచాయతీ సైదేల్లిపురం. కొత్త పంచాయతీలకు నిధులు రాక గ్రామపంచాయతీకి ఇచ్చిన ట్రాక్టర్ కు నెలనెలా. కట్టాల్సిన కిస్తీలను. ప్రభుత్వం కట్టక సర్పంచుల పర్సనల్ అకౌంట్ లాక్ చేయడం చాలా దారుణమని అడగగా సిద్ధినేని గూడెం సర్పంచ్ అసలు సర్పంచులు సమస్యలే లేవు అని చెప్పటం హాస్యాస్పదంగా ఉంది. వాళ్ళ గ్రామపంచాయతీ పరిధిలో గుమస్తాలు జీతం రాక రెండు నెలలు. అసలు రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీలకు నిధులు ఇవ్వక ఎనిమిది నెలలు. దీనికి తోడు కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వక 16 నెలలు వీటిని అడగటం మరిచిపోయి బిఆర్ఎస్ పార్టీ సర్పంచులు ముఖ్యమంత్రి ఊకదప్పుడు మాటలు లీనమైపోయి. సైదేల్లిపురం గ్రామ సర్పంచ్ గా. అధికార పార్టీ సర్పంచులకు సవాల్ చేసి చెబుతున్నా. నా పర్సనల్ అకౌంట్ లాక్ ఓపెన్ చేయమని గత ఆరు నెలల నుంచి అధికారుల చుట్టూ తిరుగుతున్న మాట మీకు తెలియదా ? గతంలో ఎన్నోసార్లు ప్రెస్ మీట్ పెట్టి సర్పంచుల సమస్యలు,సర్పంచ్లు వ్యక్తిగత అకౌంట్ లాక్ చేయడం తప్పని చెప్పినది మీకు తెలియదా ?ఇది హాస్యాస్పదంగా ఉంది ఇప్పటికైనా బిఆర్ఎస్ సర్పంచులు . పార్టీ నాయకులు మీరు ఎక్కడికి రమ్మంటే అక్కడికి నేను ఆధారాలతో సహా తీసుకొని వస్తాను నిరూపించడానికి నేను సిద్ధం. మీరు సిద్ధమా ఈ సమావేశంలో రొంపి మల్ల సర్పంచ్ షేక్ మదర్ చిలుకూరు సర్పంచ్ నిడమానూరి సంధ్యా వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలకునిధులు కేటాయించండి: జెడ్పీ చైర్మన్



మధిర ఫిబ్రవరి 13 ప్రజాపాలన ప్రతినిధి మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధి కోసం నిధులు కేటాయించండి.రాష్ట్ర ఆర్థిక శాఖమంత్రి తన్నీరు హరీష్ రావు ని కలసి కోరిన జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు ఇటీవలే కళాశాల కు వెళ్లి అక్కడ సమస్యలను సిబ్బంది, విద్యార్థులను అడిగి తెలుసుకున్న లింగాల కమల్ రాజు పట్టణంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అభివృద్ధి మరియు విద్యార్థులకు సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు ని జడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు కోరారు. సోమవారం నాడు హైదరాబాద్ లోని బి ఆర్ కె భవన్ లో జరిగిన క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో రాష్ట్ర మంత్రి తన్నీరు హరీష్ రావు ని మర్యాదపూర్వకంగా కలిసిన జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు కలిసి ప్రభుత కళాశాల విధుల కొరకు వినతి పత్రం అందజేశారు అందుకు మంత్రి తన్నీరు హరీష్ రావు సానుకూలంగా స్పందించారు కాగా ఇటీవలే మధిర పర్యటనలో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వెళ్లిన లింగాల కమల్ రాజు అక్కడ ప్రిన్సిపాల్ తో పాటుగా సిబ్బంది మరియు విద్యార్థులతో మాట్లాడి ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు వెంటనే విషయాన్ని స్వయంగా హైదరాబాద్ వెళ్లి కళాశాల ప్రాముఖ్యతను రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయాలని కోరారు మధిర ప్రజలు బిఆర్ఎస్ నాయకులు ప్రభుత్వ కళాశాల గురించి మాట్లాడటం వల్ల మధిర ప్రజలకు గురించి అతిత్వరలోనే పరిష్కార అవుతుందని . బిఆర్ఎస్ నాయకులు వారికి జడ్పీచైర్మన్ కృతజ్ఞతల్ను తెలిపారు

## దివ్యాంగ క్రీడాకారునికి ఆర్థిక చేయూత అందించిన బి ఆర్ ఎస్ నాయకుడు ఫతే ఆఫన్...



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి ):అంగవైకల్యాన్ని జయించి క్రీడల్లో రాణిస్తున్న ఓ దివ్యాంగ క్రీడాకారుడు మహేష్ నాయక్ కి బీఆర్ఎస్ నాయకులు ఫతే అఫన్ ఆర్థిక సహాయం అందించారు. నగరానికి చెందిన మహేష్ నాయక్ చిన్నతనంలోనే చేతిని కోల్పోయినా త్రో బాల్ ఆటపై ఉన్న ఆసక్తితో మహేష్ పారా త్రో బాల్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ అధ్యక్షుడు బాబు వద్ద శిక్షణ పొందాడు. జిల్లా, రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన మహేష్ నేపాల్ రాజధాని ఖాట్మండు లో ఈనెల 19 నుంచి 21 వరకు జరగనున్న పోటీలకు ఎంపిక అయ్యాడు. పోటీలకు హాజరయ్యేందుకు ఆర్థిక స్థోమత లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు ఫతే అఫన్ సోమవారం ఆయన కార్యాలయానికి పిలిపించుకొని మహేష్ ను ఘనంగా సన్మానించి 30 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ప్రమాదంలో చేతిని కోల్పోయి కూడా దేశ ప్రతిష్టను అంతర్జాతీయ వేదికలపై చూపేందుకు వెళు న్న మహేష్ లాంటి వ్యక్తికి తన వంతు సహాయం అందించడం ఎంతో సంతోషంగా ఉందని,మహేష్ లాంటి వారిని ఆదర్శంగా తీసుకుని మరింత మంది యువత దేశానికి పతకాలు తెచ్చేలా క్రీడల్లో రాణించాలని అఫన్ అన్నారు. తన ఇబ్బందులను తెలుసుకొని తనకు సహాయ సహకారాలు అందిస్తున్న వారి ప్రోత్సాహంతో దేశానికి పథకం వచ్చేలా కృషి చేస్తానని మహేష్ తెలిపారు. కార్యక్రమంలో కోచ్ బాబు, ముషీరాబాద్ బీఆర్ఎస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు అలందార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ రంగ సంస్థల్లో ధోభీ కాంట్రాక్టు రజకులకే కేటాయించాలి: రాష్ట్ర అధ్యక్షులు గోపి డిమాండ్



మంచిర్యాల టౌన్, ఫిబ్రవరి 13, ప్రజాపాలన: ప్రభుత్వ రంగ సంస్థల్లో ధోభీ కాంట్రాక్టు రజకులకె కేటాయించాలని రజక రాష్ట్ర అధ్యక్షులు గోపి అన్నారు. సోమవారం తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా అధ్యక్షులు సంగెం లక్ష్మణ్, జిల్లా ఉద్యోగ విభాగం అధ్యక్షులు దొడ్డిపట్ల శంకర్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ బట్టలు ఉతికే కాంట్రాక్టు కార్పోరేట్ సంస్థలకు ఇవ్వడంవల్ల రజకులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని కావున తక్షణమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని వివిధ ప్రభుత్వ సంస్థల్లో బట్టలు ఉతికే కాంట్రాక్టు రజక కులస్తులకు కేటాయించే విధంగా ఒక జి ఓ ను తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు. మహాత్మా జ్యోతిరావు పూలే జాతీయ అవార్డు గ్రహీత ముక్కెర రాజేశంను శాలువాతో సన్మానించారు. అనంతరం నూతన జిల్లా కమిటీ నియమించారు. ఈ కార్యక్రమంలో కోలిపాక రమేష్, తంగళ్ళపల్లి తిరుపతి, కుదురుపాక పోశం, రాసమల్ల కుమార్, కటుకూరి రాజేంద్రప్రసాద్, చంద్రగిరి చంద్రమౌళి, తాడూరి శంకర్, అరటి పండ్ల శంకర్,పారిపల్లి మల్లయ్య, అన్నారం సత్యనారాయణ ,కటుకూరి ముత్తయ్య, గుండ శంకర్, గుండ తిరుపతి, గుండ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలోని గ్రామాల మీదగా అక్రమ ఇసుక రవాణా



జన్నారం, ఫిబ్రవరి 13, ప్రజాపాలన: మండలంలోని ధర్మారం, బాదంపల్లి, చింతగూడ, తపాల్పూర్, రోటి గూడ, ప్రాంతాల గుండ అక్రమ ఇసుక దందా కొనసాగుతుంది. అధికారుల అండతో గోదావరి పరిసర ప్రాంతాల నుండి ఇసుక రవాణా జోరుగా కొనసాగిస్తున్నారు. గోదావరి నది, వాగులు అటవీ ప్రాంతం పరిసర ప్రాంతాల నుండి ప్రతిరోజు రాత్రి, పగలు సమయం లేకుండా రహదారి గుండాల ట్రాక్టర్లులతో ఇసుకను తోడేస్తున్నారు. ట్రాక్టర్లతో ఇసుకను తీసుకువస్తే స్థానిక అధికారులు చూచి చూడనట్టు వ్యవహరిస్తున్నారు. మండలంలోని గ్రామాల గుండా ట్రాక్టర్లు అధిక వేగంతో వెళ్లడం ద్వారా ప్రమాదాలు జరుగుతున్నాయని వాపోతున్నారు. మండలంలోని పరిసర ప్రాంతాలు గోదావరి నది కుండ ఇసుక తీయడానికి ప్రభుత్వం తరపున టెండర్ వేయడం జరగలేదు కానీ అక్రమ ఇసుక తీసుకువచ్చి అధికారుల అండదండలతో ఇసుక మాఫియా దారులు సొమ్ము చేసుకుంటున్నారు. మండలంలోని ప్రాంతాల గుండా అక్రమ ఇసుక కొనసాగుతుందని ఇసుక రవాణా కొనసాగుతుందని అధికారులకు తెలియపరచినప్పటికీ పట్టించుకోవడం జరుగుతలేదన్నారు. గోదావరి పరిసర ప్రాంతాల నుండి అక్రమ ఇసుక తీయడంతో గ్రామాలలో భూగర్భ జలాలు అడుగంటి పోయే అవకాశాలు ఉన్నాయని స్థానిక ప్రాంత గ్రామాల ప్రజలు వాపోతున్నారు. పోలీస్, రెవెన్యూ, మైనింగ్, అటవీ అధికారులు స్పందించి అక్రమా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ లను సీజ్ చేయాలని స్థానిక గ్రామస్తులు కోరుచున్నారు. గోదావరి నుండి అక్రమ ఇసుక రవాణా చేయడం ట్రాక్టర్ యజమానుడు లక్షలాది రూపాయలు సొమ్ముచేసుకుంటున్నారు

## రాష్ట్ర బడ్జెట్‌లో బీసీలకు అన్యాయం



ఆసిఫాబాద్ జిల్లా ఫిబ్రవరి 13 (ప్రజాపాలన,ప్రతినిధి) : రాష్ట్ర బడ్జెట్లో బీసీలకు కేవలం 2 శాతం మాత్రమే కేటాయించినందుకు నిరసనగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు సోమవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్, అదిలాబాద్ ఎక్స్ రోడ్,లోని జ్యోతిబాపూలే విగ్రహం వద్ద ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రతులను దగ్ధం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించరు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు రూప్నర్ రమేష్ మాట్లాడుతూ జనాభాలో దాదాపు 60 శాతం ఉన్న బీసీలకు కేవలం 2 శాతం మాత్రమే బడ్జెట్ కేటాయించి ప్రభుత్వం బీసీలపై సవతి తల్లి ప్రేమ చూపిస్తుందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బీసీలకు సరైన న్యాయం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు గాజుల జక్కయ్య, వైరగడే మారుతి , కోట వెంకన్న,పురుషోత్తం బాలేష్,,రాధిక, లలిత ,ప్రహల్లాద్, గడ్డల ప్రణయ్, సాయి కృష్ణ, మిట్ట పోషన్న, లాహు కుమార్, ఆవిడపు ప్రణయ్,తదితరులు పాల్గొన్నారు.

# గ్రాఫిక్స్ ఎడిటర్, తెలంగాణ ఇంచార్జ్ సోమపంగు వెంకటేశ్వర్ల జన్మదిన వేడుకలు

హైదరాబాద్ : స్నేహ, మాస్టర్‌కీ టీవీ కార్యాలయంలో ఘనంగా గ్రాఫిక్స్ ఎడిటర్, తెలంగాణ ఇంచార్జ్ సోమపంగు వెంకటేశ్వర్ల జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్నేహ, మాస్టర్ కీ టీవీ చైర్మన్ డాక్టర్ కటికల.శివభాగ్యారావు ఐఆర్ఎస్, విఆర్ఎస్ శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో హెచ్ ఆర్ మరియు అడ్మిన్ పద్మాశర్మ , ఇన్‌పుడ్ ఎడిటర్ దుర్గాప్రసాద్ . ప్రజాపాలన న్యూస్ ఎడిటర్ భాస్కర్ రావు , డెస్క్ ఇంచార్జ పురుషోత్తం,ఎడిటర్ పవన్, యూట్యూబ్ ఇంచార్జ్ అఖిలేష్, యాంకర్లు, పి సి ఆర్ అండ్ ఎం సి ఆర్ అడ్మిన్ సిబ్బంది,కృష్ణ వేణి, అరుణ, సరిత, కెమెరామ్యాన్లు, కో ఆర్డినేషన్ సుధా మాధురి, తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం

### (ఐజెయు)జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్

ఆసిఫాబాద్ జిల్లా ఫిబ్రవరి 13 (ప్రజాపాలన, ప్రతినిధి) : జిల్లాలోని దీర్ఘకాలికంగా ఉన్న జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం విడనాడాలని (టీయూడబ్ల్యూజే –ఐజేయు) జిల్లా అధ్యక్షుడు



అబ్దుల్ రహమాన్ అన్నారు. టీయూడబ్ల్యూజే –ఐ జే యు జిల్లా శాఖ పిలుపుమేరకు జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని దశల వారి పోరాటంలో భాగంగా సోమవారం ఆసిఫాబాద్ తహసిల్దార్ కార్యాలయం ముందు జర్నలిస్టులు ధర్నా చేసి తహసిల్దార్ రామ్ మోహన్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అబ్దుల్ రహమాన్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ జర్నలిస్టులకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమయ్యారని ఆరోపించారు. చాలీచాలని వేతనాలతో జర్నలిస్టులు జీవితాలు గడుపుతున్నారని సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించడం సరైంది కాదన్నారు. వెంటనే వర్కింగ్ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించి ప్రభుత్వ పరంగా ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో వెల్నెస్ సెంటర్ ఏర్పాటుచేయాలని ,జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని టియుడబ్ల్యూజే ఆధ్వర్యంలో చేపట్టిన జర్నలిస్టు పోరుబాట మొదటి విడత కార్యక్రమం జిల్లాలోని 15 మండలాల్లో విజయవంతమైందని తెలిపారు. ఇదే పోరాట స్ఫూర్తితో రెండు దఫాల ఆందోళన కార్యక్రమాలు జయప్రదం చేయాలని జర్నలిస్టులకు కోరారు. ఈ కార్యక్రమంలో ఐజేయు నాయకులు (జర్నలిస్టులు) ఎస్ వేణుగోపాల్, ప్రకాష్ గౌడ్, కృష్ణంరాజు , బిక్కజి, ఎలక్ట్రానిక్ మీడియా రాజేంద్రప్రసాద్, దేవునురి రమేష్, అబ్దుల్ హన్నన్, నితీష్ కుమార్ , వారణాసి శ్రీనివాస్, సయ్యద్ సోజర్ , మేకల శ్రీనివాస్ ,దాసరి సురేష్ , జానకిరామ్, రాధాకృష్ణ చారి , రాజు ,కుమార్ ,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# బైక్ ఢీకొని వృద్ధుడి మృతి



మండల పరిధిలోని బనిగండ్లపాడు ఆంజనేయ స్వామి గుట్ట సమీపంలోబైక్ ఢీకొని వ్యక్తి మృతి చెందాడు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు ములుగుమాడు గ్రామానికి చెందిన రేళ్ళచర్ల నాగరాజు బనిగండ్లపాడు నుండి బుచ్చిరెడ్డిపాలెం వెళుతున్న నేపథ్యంలో ఎదురుగా వస్తున్న శీలం శ్రీనివాసరెడ్డి బండికి బలంగా తగలడంతో తనతో ప్రయాణిస్తున్న తండ్రి సాంబశివారెడ్డి(65) గాయాలు కావడంతో మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలిస్తుండగా మార్గం మధ్యలో సాంబశివారెడ్డి మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎర్రుపాలెం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి నట్లు ఎస్సై సురేష్ తెలిపారు మృతునికి భార్య, వివాహతులైన ఇద్దరు కుమారులు ఉన్నట్లు ఆయన తెలిపారు.

# ఏరో ఇండియా.. మన సామర్థ్యానికి ప్రతీక!



బెంగళూరు, ఫిబ్రవరి 13 : అంది వచ్చిన అవకాశాలను నవభారతం ఇక ఎంతమాత్రం వదులుకోదని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఏరో ఇండియా కేవలం ప్రదర్శనే కాదని.. భారత ఆత్మవిశ్వాసానికి, సామర్థ్యానికి ప్రతీకగా పేర్కొన్నారు. రక్షణ రంగంలో దశాబ్దాలుగా దిగుమతులకే పరిమితమయ్యామని, కానీ గత 8–9 ఏళ్లలో ఇతర దేశాలకు రక్షణ పరికరాలు ఎగుమతి చేసే స్థితికి చేరుకున్నామని తెలిపారు. ఇప్పటివరకు 75 దేశాలకు రూ.12,396 కోట్ల (150 కోట్ల డాలర్లు) విలువైన ఉత్పత్తులు విక్రయించామని.. 2014–15లో దీనిని రూ.41,320 కోట్ల(500 కోట్ల డాలర్లు)కు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ప్రకటించారు. సోమవారమిక్కడ యలహంక వాయుసేన కేంద్రంలో ఏరో ఇండియా 14వ ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. ఆసియాలోనే అతిపెద్దదైన ఈ ఎయిర్‌షోలో పలు దేశాల రక్షణ మంత్రులు, ప్రపంచంలోనే అతి పెద్ద రక్షణ సంస్థల అధిపతులు, ప్రతినిధులు పాల్గొంటున్నారు. వారినుద్దేశించి ఆయన ప్రసంగించారు. ఏరో ఇండియా భారత నూతన శక్తిసామర్థ్యాలకు ప్రతిబింబమని తెలిపారు. స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన తేజస్ యుద్ధవిమానం, ఐఎన్ఎస్ విక్రాంత్.. తమ విజయాలకు ప్రత్యక్ష తార్కాణాలన్నారు. సానుకూల ఆర్థిక విధానాల మూలంగా అనతికాలంలోనే మిలిటరీ హార్డ్‌వేర్ ఎగుమతి చేసే ప్రధాన దేశాల్లో ఒకటిగా నిలుస్తామన్న ఆశాభావం వ్యక్తంచేశారు. అంతకుముందు రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ప్రపంచ దేశాల ప్రతినిధులకు, కంపెనీలకు స్వాగతం పలికారు. 2024 నాటికి భారత్ రక్షణ రంగ టర్నోవర్‌ను రూ.25 వేల కోట్లకు పెంచుకోదలిచామన్నారు. ప్రస్తుతం రూ.13 వేల కోట్ల టర్నోవర్ ఉందని చెప్పారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | | | |
|---|---|---|---|---|
| నరోత్తమ్‌రెడ్డి | – | మేడిపల్లి | – | 9346970159 |
| వెంకటస్వామి | – | మంచిర్యాల | – | 9515048103 |
| ఎం. గైబులు | – | వికారాబాద్ | – | 9704570475 |
| టి.రాంబాబు | – | శేర్లింగంపల్లి | – | 6301925113 |
| సత్య కిషోర్ | – | అమీర్‌పేట | – | 6309723472 |
| బోడ మనోహర్ నంద | – | కరీంనగర్ | – | 9492927684 |
| రాజేందర్ ప్రసాద్ | – | ఖమ్మం | – | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | – | మధిర | – | 9030821362 |
| పసుపులేటి ఈశ్వర్‌తేజ | – | మధిర రూరల్ | – | 6305269141 |
| సి.మల్లేష్ | – | ఇబ్రహీపట్నం | – | 9618028334 |
| దుంపాల రాజేష్ | – | మేడ్చల్ | – | 9000178307 |
| వై.నర్సింహులు | – | తాండూరు | – | 7207677049 |
| గొట్టె సురేందర్ | – | మంచిర్యాల టౌన్ | – | 9248528680 |
| ఎన్.బండయ్య | – | చేవెళ్ల | – | 9959032940 |
| నరేందర్ | – | చేవెళ్ల | – | 9490148304 |
| ఎం.పరమేష్ | – | శంకరపల్లి | – | 7989723793 |
| జి.అర్జున్ | – | శంకరపట్నం | – | 7386777544 |
| ఎం.యాదయ్య | – | చేవేళ్ల నియోజకవర్గం | – | 8328236516 |
| ఎం.మురళీ | – | షాబాద్ | – | 9989770468 |
| తల్లాడ బాబురావు | – | వైరా | – | 9848236015 |
| ఈశ్వర్ రవితేజ పసుపులేటి | – | రూరల్ మధిర | – | 6305269141 |
| భుక్య శ్రీనివాస్ | – | బోనకల్ | – | 8688810293 |


# ప్రజావాణి సమస్యల పరిష్కారం దిశగా ప్రత్యేక చర్యలు: జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

మంచిర్యాల బ్యూరో, ఫిబ్రవరి 13, ప్రజాపాలన :ప్రజావాణి లో వచ్చిన అర్జీల పరిష్కారంలో సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ చాంబర్లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మధుసూదన్ నాయక్, ట్రైనీ కలెక్టర్ పి.గౌతమితో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. చెన్నూర్ మండలం ఎల్లక్కపేట గ్రామానికి చెందిన చింతల కిష్టయ్య తనకు గ్రామ శివారులో భూమి ఉందని, తన ప్రక్క భూమి వారు కొలతల కోసం దరఖాస్తు చేసుకోగా సంబంధిత అధికారులు టిప్పన్ ను పరిగణలోకి తీసుకొకుండా కొలతలు చేసి నా భూమిలోకి రావడం జరిగిందని, ఈ విషయమై విచారణ జరిపి న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. మంచిర్యాల పట్టణానికి చెందిన దుర్గం స్వామి గర్శిళ్ళ శివారులో పునరావాసం, కులాంతర వివాహం, సహజీవన స్రవంతి, మాజీ సైనికులకు అందించిన భూమిని కొందరు తప్పుడు దస్తావేజులు, పత్రాలతో ఆక్రమించుకున్నారని, ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. దండేపల్లి మండలం చింతపల్లి గ్రామానికి చెందిన అక్కల పెద్దయ్య తాను 1992లో సాదాబైనామా ద్వారా గ్రామ శివారులో భూమిని కొనుగోలు చేశానని, ఇటీవల కొందరు మోకాపైకి వచ్చి తమ భూమిగా చెబుతున్నారని, ఈ విషయమై న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కన్నెపల్లి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన దుర్గం రాజకుమార్ తన తాతల నుండి గత సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న భూమిని అటవీ హక్కుల చట్టం క్రింద పట్టా చేసి ఇవ్వాలని కోరుతూ దరఖాస్తు



అందజేశారు. మంచిర్యాల మండల కేంద్రానికి చెందిన రావి మనోహర్ చెన్నూర్ మండలం నాగాపూర్ శివారులో తన సోదరులతో కలిపి జాయింట్ పట్టా కలిగి ఉన్నామని, ఇందులో తన సోదరుడైన రావి లక్ష్మీనారాయణ మిగతా వారికి తెలియకుండా భూమిని విక్రయించగా వారు పట్టా చేసుకున్నారని, ఈ లావాదేవీని, పట్టాను రద్దు చేసి ఇట్టి భూమిని జాయింట్ రీస్టోర్ చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమర్రి మండలం రామకృష్ణాపూర్కు చెందిన అలువాక సత్తయ్య, అలవోయిన గంగయ్యలు తమకు చెందిన భూమి రైల్వే ఓవర్ బ్రిడ్జి క్రింద పోగా సంబంధిత నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి మండలం ఆకెనపల్లి గ్రామానికి చెందిన వంగల సత్యనారాయణ తన గ్రామ శివారులో గల భూమిని కొందరు కబ్జాదారులు దౌర్జన్యంగా ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నారని, ఈ విషయమై తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. చెన్నూర్ మండలం అంగ్రాజ్పల్లి గ్రామానికి చెందిన రత్న రోహిత్, రత్న సత్యనారాయణరెడ్డి తమకు చెందిన పట్టా భూమిని బ్లాక్లో చేర్చడం జరిగిందని, దీనిని సవరించాలని కోరుతూ వేర్వేరుగా దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణానికి చెందిన జాడి రాజమల్లు తనకు నస్పూర్ శివారులో గల భూమిని కొందరు ఆక్రమించుకున్నారని, దీనిపై విచారణ జరిపి నూతన పట్టాదార్ పాస్ పుస్తకంతో పాటు ధరణి వెబ్సైట్లో తన పేరు నమోదు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. నస్పూర్ మండలం తీగల్పహాడ్ గ్రామానికి చెందిన గుర్రాల వంశీకృష్ణ తన తాత పేరిట గల ఇంటిని తమకు తెలియకుండా పెద్దనాన్న కుమారుడు తమ పేరిట మార్చుకున్నాడని, దీనిపై విచారణ జరిపి న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మంచిర్యాల పట్టణంలోని రాజీవ్ నగర్కు చెందిన ఆకుల సతీష్ తమ ఏరియాలో మీ–సేవ లేనందున ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ ప్రాంతానికి ఒక మీ–సేవ కేంద్రాన్ని మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. తాండూర్ మండలానికి విద్యావాలంటీర్లు తమకు అందించవలసిన వేతనాలను త్వరగా అందించి ఆదుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. దండేపల్లి మండలం మేదరిపేట గ్రామానికి చెందిన బైరి పోచమల్లు కూలీపని చేసుకుంటూ జీవించే నిరుపేద దళిత కుటుంబానికి చెందిన తనకు ప్రభుత్వం అందిస్తున్న దళిత బంధు అవకాశం కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తుపై క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కారం దిశగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.

## ఫ్రూట్స్, జ్యూస్‌లు ఏవి ఆరోగ్యానికి మంచిది?

ఫ్రూట్స్ తింటే మంచిదా? లేక జ్యూస్‌లా? వీటిల్లో ఆరోగ్యానికి ఏవి మేలు చేస్తాయి? వంటి ప్రశ్నలకు వైద్యులు ఏమి చెబుతున్నారో తెలుసుకుందామా..

– పండ్లు, జ్యూస్‌లు ఏవైనా ఆరోగ్యానికి మంచిదే అని వైద్యులు చెబుతున్నారు. తాజా పండ్లను తీసుకుంటే అజీర్తి సమస్యను నియంత్రించుకోవచ్చు. పండ్లను కాకుండా జ్యూస్ తాగినా రోగనిరోధక శక్తి పెరుగుతుంది. జ్యూస్‌లు అధిక బరువు తగ్గేందుకు సహాయపడతాయి. ఫ్రూట్స్, జ్యూస్‌లు ఏవైనా సరే.. రోజూ తీసుకుంటే దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తాయని వైద్యులు చెబుతున్నారు.

– ఫ్రూట్స్‌లో న్యూట్రియంట్స్, యాంటీఆక్సిడెంట్లు మెండుగా ఉంటాయి. జ్యూస్‌ల్ని ప్రత్యేకంగా షుగర్‌ని కలిపి తయారుచేస్తారు. వీటిని తాగిన తర్వాత కొద్దిసేపటివరకు వేటినీ తినలేరు. దీంతో అధిక బరువు ఉన్నవారు వీటిని రోజూ తాగితే.. వారు బరువు తగ్గేందుకు ఇవి ఎంతో మేలు చేస్తాయని వైద్యులు అంటున్నారు. ఫ్రూట్స్‌తోపాటు, జ్యూస్‌ల్లో చక్కెరను కలపడం వల్ల షుగర్‌స్థాయిలు పెరిగే అవకాశముంది. అందుకే మధుమేహస్తులు జ్యూస్‌లు తాగాలనుకుంటే తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

– మీరు రోజూ ఒక్క ఫ్రూట్‌తోనే లేక.. రెండు మూడు రకాల పండ్లను కలిపి జ్యూస్‌గా చేసుకుని తాగితే ఆరోగ్యానికి మంచిదిదే. కానీ ఫ్రెష్ జ్యూస్ తాగాలనుకునేవారు చక్కెరని కలపకుండా తాగితే ఆరోగ్యానికెంతో మంచిదని వైద్యులు చెబుతున్నారు. ఫ్రూట్ సలాడ్‌ని కూడా మీ ఆహారంలో భాగం చేసుకుంటే అనారోగ్యాలు దరికి చేరవని డాక్టర్లు చెబుతున్నారు.

# మధుమేహులు ప్రయాణాల్లో.. వీటిని తినడం ఉత్తమం.. అవేంటంటే..?

మధుమేహంతో ఇబ్బంది పడుతున్నవారు తమ ఆరోగ్యాన్ని చాలా జాగ్రత్తగా చూసుకోవాలి. మధుమేహంతో కలిగే ఆరోగ్యకర సమస్యలను తగ్గించుకునేందుకు ఆరోగ్యకరమైన ఆహారాలను తీసుకోవడం చాలా ముఖ్యం. అందులోనూ ప్రయాణాల్లో డయాబెటిస్ వ్యాధిగ్రస్తులు మరింత జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. బయట తమకు అవసరమైన ఫుడ్ దొరకనందున ఇబ్బంది పడాల్సి వస్తుంది. అందుకని ప్రయాణానికి ముందే ఆహారం ప్లాన్ చేసుకోవాలి. ఆరోగ్యకరమైన ఆహార ప్రత్యామ్నాయాలను ప్యాక్ సిద్ధంగా పెట్టుకోవాలి.



**బాదం పప్పు**

బాదంపప్పులు ఆరోగ్యకరమైనవే కాకుండా ప్రయాణాల్లో సులభంగా తీసుకెళ్లేందుకు వీలుంటుంది. ఇవి డైటరీ ఫైబర్, విటమిన్ ఈ, మెగ్నీషియం కలిగి ఉండి మంచి పోషకాలను అందిస్తాయి. ఆకలిగా అనిపించినప్పుడల్లా వీటిని తినవచ్చు.

**కోడిగుడ్డు**

ప్రయాణాల్లో ఆరోగ్యకరమైన ఆహారం కోసం కోడిగుడ్లు చాలా ప్రయోజనకారి. బాగా ఉడికించిన గుడ్లను తీసుకెళ్లి తినాలి. ఇవి ఎక్కువసేపు కడుపు నిండుగా ఉండేందుకు, ఆకలి బాధలను తగ్గించడానికి సహాయపడతాయి.

**తాజా పండ్లు**

ప్రయాణించేటప్పుడు అరటిపండ్లు, కివీలు, యాపిల్స్, పియర్స్ మొదలైన తాజా పండ్లను వెంట తీసుకెళ్లవచ్చు. శక్తిని పెంచుకోవడానికి ఈ పండ్లను తింటూ ఉండాలి. అయితే, ముక్కలుగా కోసి బయట విక్రయించే పండ్లను తినకుండా ఉండటం శ్రేయస్కరం.

**రా వెజిటేబుల్స్**

దోసకాయ, క్యారెట్ వంటి పచ్చి కూరగాయలను ప్రయాణించేటప్పుడు వెంట తీసుకెళ్లండి. వీలున్నప్పుడు వీటిని తింటూ ఉండాలి.

**పెరుగు**

మధుమేహం ఉన్నవారికి పెరుగు ఒక ఆరోగ్యకరమైన ఎంపిక. ఇందులో ప్రోటీన్, విటమిన్ డీ, ఫైబర్, కాల్షియం ఉండి పోషకాలు అందిస్తాయి. ప్రయాణం చేసేటప్పుడు బ్యాగులో పెరుగు ప్యాకెట్స్ ఉండేలా చూసుకోవడం చాలా మంచిది.

**పాప్‌కార్న్**

పాప్‌కార్న్ రుచికరమైనవే కాకుండా ఆరోగ్యకరమైనవి కూడా. వీటిలో క్యాలరీలు తక్కువగా ఉంటున్నందున ఎక్కువ గంటలు రైళ్లలో లేదా విమానాల్లో కూర్చుని ప్రయాణం చేసే సమయాల్లో పాప్‌కార్న్ తినడం చాలా మంచిది.

**చివరగా..**

అయితే, ప్రయాణాలు చేసే సమయంలో కార్బోహైడ్రేట్లు అధికంగా ఉండే ఆహారాలు తీసుకోవద్దు. ప్యాకేజ్డ్ స్నాక్స్ తీసుకోవద్దు. కృత్రిమ చక్కెరలు ఉండే పానీయాలు, డ్రింక్స్ తాగకుండా చూసుకోవాలి.

## డిజిటల్ ఐ స్ట్రెయిన్ బారిన పడ్డారా..? ఈ చిట్కాలు పాటించి నివారించుకోండి..!



ప్రస్తుత రోజుల్లో అన్ని ఉద్యోగాల్లో కంప్యూటర్లపై ఎక్కువ సమయం పనిచేయాల్సి వస్తున్నది. వీటికి తోడు మొబైల్ ఫోన్ల వాడకం విపరీతంగా పెరిగిపోవడంతో కంటి సమస్యలు పెరిగిపోతున్నాయి. ఎలక్ట్రానిక్ గాడ్జెట్‌పై పనిచేయడం వల్ల కంటికి వచ్చే సమస్యలనే డిజిటల్ ఐ స్ట్రెయిన్ అని పిలుస్తారు. కంప్యూటర్ల ముందు ఏకబిగిన 2 గంటల కన్నా ఎక్కువ సమయం గడిపే వారికి ఈ సమస్య బారిన పడే ప్రమాదం ఉంటుంది. కళ్లు త్వరగా అలసిపోవడం, కంటి నుంచి నీరు కారడం, మంటగా ఉండటం, కళ్లు ఎరుపుగా మారడం, మసక దృష్టి, కళ్లు వణకడం వంటి లక్షణాలతో డిజిటల్ ఐ స్ట్రెయిన్ బారిన పడినట్లు గుర్తించవచ్చు. వీటితో పాటు తలనొప్పి, మెడ, భుజం నొప్పులు వంటివి కూడా డిజిటల్ ఐ స్ట్రెయిన్‌కు గురైనట్లు తెలిపే లక్షణాలుగా గుర్తించాలి. ఎక్కువ సమయం పాటు కంప్యూటర్‌పై పనిచేసే వారి కంటి చూపు మసకబారడం మొదలవుతుంది. తెరపై కనిపించే వస్తువులు రెండుగా కనిపిస్తాయి.

**నివారణ చిట్కాలు..**

తరచుగా విరామాలు తీసుకోవడం..

ల్యాప్‌టాప్‌పై పని చేస్తున్నప్పుడు మధ్యమధ్య విరామం తీసుకోవడం చాలా ముఖ్యం. ప్రతి 20 నిమిషాలకు ఒకసారి విరామం తీసుకోవడం అలవాటు చేసుకోవాలి. కళ్ళలో ఒత్తిడిని తగ్గించడానికి కొద్ది దూరంలోని వస్తువులను చూడాలి. పని మధ్య విరామాలు తీసుకునేటప్పుడు ఫోన్‌లను ఉపయోగించడం మానుకోవడం మంచిది. పనిచేస్తున్నప్పుడు తరచుగా రెప్పవేస్తూ ఉండాలి. ఎక్కువసేపు స్క్రీన్ వైపు చూడకుండా ఉండాలి.

**నిత్యం వ్యాయామం చేయడం..**

క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు మనకు తెలుసిందే. వ్యాయామం కళ్ళతో సహా శరీరంలో రక్త ప్రసరణను మెరుగుపరచడంలో సాయపడుతుంది. అందువలన నిత్యం వ్యాయామం చేయడం వలన కళ్ళ ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది.

**సరైన కూర్చునే భంగిమ..**

ల్యాప్‌టాప్‌లను ఉపయోగిస్తున్నప్పుడు కూర్చునే భంగిమ సరైన విధంగా ఉండేలా చూసుకోవాలి. పడుకొని ఉండకుండా చూసుకోవాఇ. ఇది కంటికి ఒత్తిడిని కలిగిస్తుంది. అలాగే వెన్నునొప్పికి కూడా దారితీస్తుంది. ల్యాప్‌టాప్ స్క్రీన్ ముఖానికి కనీసం 25 అంగుళాల దూరంలో ఉండేలా చూసుకోవడం చాలా ముఖ్యం.

**కృత్రిమ కన్నీళ్ల వాడకం..**

పొడి లేదా ఎరుపు కళ్ళ సమస్యను కలిగి ఉన్నప్పుడు కళ్ళు ఉపశమనం పొందడానికి కృత్రిమ కంటి చుక్కలను ఉపయోగించవచ్చు.

**తగినంత కాంతి ఇవ్వడం..**

చీకటి వాతావరణంలో ల్యాప్‌టాప్‌పై పని చేయకుండా చూసుకోవాలి. చీకట్లో ఇలాచేయడం వల్ల కళ్ళ ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంది. కళ్ళపై ఒత్తిడి పడకుండా ఉండటానికి ప్రకాశవంతమైన కాంతి ఉండేలా చూసుకోవాలి. స్క్రీన్ కాంట్రాస్ట్, స్క్రీన్ టెక్ట్స్ పరిమాణాన్ని పెంచుకోవచ్చు.

**తరచుగా కంటి పరీక్షలు..**

కంటి ఆరోగ్య సమస్యలను నివారించుకునేందుకు కళ్ళను తరచుగా తనిఖీ చేయించుకోవాలి. ఇది దృష్టి సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకోవడానికి ఉపయోగపడుతుంది. ఏవైనా ఇతర కంటి సమస్యలను గుర్తించడంలో కూడా సహాయపడుతుంది. స్క్రీన్ వల్ల కలిగే నష్టం నుంచి కళ్ళను రక్షించుకోవడానికి కంప్యూటర్ గ్లాసెస్ ఉపయోగించవచ్చు. కళ్ళకు విశ్రాంతిని అందించడానికి కళ్ళ చుట్టూ ఉన్న ప్రాంతాన్ని చేతులతో రుద్దుతూ మసాజ్ చేసుకోవాలి. చల్లటి నీరుతో ముఖం కడుక్కోవడం వల్ల కూడా కంటిపై ఒత్తిడిని తగ్గించుకోవచ్చు.

## బర్త్ కంట్రోల్ పిల్స్ వాడుతున్నారా..? సైడ్ ఎఫెక్ట్స్ తెలుసుకోండి..!



గర్భం రాకుండా చూసుకోవడానికి చాలా మంది మహిళలు గర్భనిరోధక మాత్రలు తీసుకోవడం మనకు తెలిసిందే. పిల్లలు వద్దనుకునే వారు బర్త్ కంట్రోల్ పిల్స్ తీసకుంటున్నారు. గర్భనిరోధక మాత్రలో ఒక మాదిరి సింథటిక్ ఈస్ట్రోజన్, ఎథినిల్ ఈస్ట్రడియాల్, ప్రొజెస్టెరాన్ ఉంటాయి. ఎథినిల్ ఈస్ట్రాడియాల్ ప్రతి నెల గర్భాశయంలో అండం పెరగకుండా ఆపుతుంది. ఇది తాత్కాలిక పద్ధతే. ఒక రకంగా వీటితో ప్రయోజనాలు ఉన్నప్పటికీ వీటి వాడకంతో పలు సైడ్ ఎఫెక్ట్స్ కూడా ఉన్నాయని నిపుణులు సెలవిస్తున్నారు. బర్త్ కంట్రోల్ పిల్స్ వల్ల కలిగే దుష్ప్రభావాలను తెలుసుకున్న తర్వాతనే ఈ పిల్స్ వాడితే మహిళలు తమ ఆరోగ్యాన్ని మరింతగా కాపాడుకోగలుగుతారని చెప్తున్నారు.

**వికారం..**

గర్భనిరోధక మాత్ర తీసుకున్న తర్వాత చాలా మందిలో వికారంగా ఉండే సమస్యను ఎదుర్కొంటుంటారు. శరీరంలో హార్మోన్ల పెరుగుదల వల్ల వికారం సంభవిస్తుంది. వికారం అనుభవించే వారిలో తలతిరగడం వంటి సమస్య కూడా ఎదురవుతుంది. కడుపు నొప్పి కూడా కనిపిస్తుంది. తలనొప్పి అనేది గర్భనిరోధక మాత్ర దుష్ప్రభావం కూడా కావచ్చు. గర్భనిరోధక మాత్రలు తీసుకునేటప్పుడు తలనొప్పులను ఎదుర్కొనే వారు ఇతర గర్భనిరోధక పద్ధతులకు మారడం గురించి ఆలోచించడం ఉత్తమం.

**మూడ్ స్వింగ్..**

గర్భ నిరోధక మాత్రలు తీసుకోవడం వల్ల మూడ్ లేదా లిబిడోలో మార్పులు కూడా సంభవిస్తాయి. కొంతమంది ఈ మాత్రలు తీసుకునేటప్పుడు డిప్రెషన్‌ను అనుభవిస్తుంటారు. మరికొందరిలో లిబిడో తగ్గడం లేదా ఉద్రేకం పొందడంలో ఇబ్బంది కనిపిస్తుంది. ఈ దుష్ప్రభావాలను అనుభవించే వారు వేరే రకమైన గర్భనిరోధక పద్ధతికి మారడం లేదా తీసుకుంటున్న మందుల మోతాదును సర్దుబాటు చేయడం గురించి వైద్యులతో చర్చించాలి.

**బరువులో మార్పు..**

గర్భనిరోధక మాత్రలు వాడేవారిలో శరీర బరువులో ఆకస్మిక మార్పు కనిపిస్తుంది. ఈ మాత్రల్లో ఉండే ప్రొజెస్టిన్ ఆకలిని పెంచుతుంది. దాంతో అవసరానికి మించి ఎక్కువగా తినడం వల్ల బరువు పెరిగే అవకాశం ఉంటుంది. కొంతమందిలో రొమ్ము సున్నితత్వం లేదా వాపు వంటివి కనిపిస్తాయి. మరికొందరి శరీరంలో హార్మోన్ల మార్పుల ఫలితంగా బరువు పెరగవచ్చు లేదా తగ్గవచ్చు. ఇలాంటి లక్షణాలు ఉన్నవారు మరో విధానంలోకి మారడం వల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.

**హార్ట్ ఎటాక్, స్ట్రోక్.**

అరుదైన సందర్భాల్లో గర్భనిరోధక మాత్రలు రక్తం గడ్డకట్టడం, గుండెపోటు, స్ట్రోక్ వంటి తీవ్రమైన దుష్ప్రభావాలను కలిగిస్తాయి. రక్తం గడ్డకట్టడం, గుండె జబ్బులు లేదా స్ట్రోక్ హిస్టరీ ఉన్న వారు బర్త్ కంట్రోల్ పిల్స్ తీసుకోకూడదు. గర్భనిరోధక మాత్రలు తీసుకునేటప్పుడు ఛాతీ నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, కాలు వాపు లేదా తీవ్రమైన తలనొప్పి వంటి లక్షణాలు కనిపించగానే వెంటనే వైద్యుడిని సంప్రదించి చికిత్స పొందాలి.

గర్భనిరోధక మాత్రలు తీసుకునే వారిలో ఒత్తిడి, అనారోగ్యం, హార్మోన్లలో అసమానతలు తదితర కారణాల వల్ల రుతు క్రమంలో మార్పులు వస్తాయి. అదే సమయంలో రుతుస్రావంలో అధికంగా రక్త స్రావం కావటం, 6 నుంచి 7 రోజుల పాటు రుతుస్రావం వంటి సమస్యలు తలెత్తుతుంటాయి. ఈ పిల్స్ మరీ ఎక్కువగా వినియోగిస్తే అసలు పిల్లలు పుట్టే అవకాశమే లేకుండా పోతుందని వైద్యులు చెప్తున్నారు. మధుమేహం, పొగ తాగే అలవాటు ఉన్న స్త్రీలు ఈ గర్భనిరోధక మాత్రలు వాడకపోవటమే మేలు. 10 సంవత్సరాల కంటే ఎక్కువ సమయం పాటు మాత్రలు తీసుకోవటం వల్ల రొమ్ము క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంటుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

## తక్కువ వయసులోని మహిళలకు గుండెపోటు వస్తుందా?



తక్కువ వయసులోని మహిళలకు గుండెపోటు వచ్చే అవకాశముందా? అసలు ఎందుకొస్తుంది? రావడానికి గల కారణాలేంటి? వంటి విషయాలపై వైద్యులు ఏమంటున్నారో తెలుసుకుందామా..?!

– 24 ఏళ్ల బ్రిటనీ అనే మహిళ గుండెపోటుకు గురై కుప్పకూలిపోయింది. వెంటనే వైద్యులు సిపిఆర్ చేసి ప్రాణాల్ని కాపాడారు. బ్రిటనీ రోజూ వ్యాయామం చేసినా.. సమతుల్య ఆహారం తీసుకున్నా.. ఆమె గుండెపోటు రావడానికి గల కారణం క్యూటీ సిండ్రోమ్ అనే దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతుందోని.. అందువల్లే ఆమె గుండెపోటుకు గురైందని వైద్యులు తెలిపారు.

– దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారికి వయసు తక్కువైనా.. గుండెపోటు వచ్చే అవకాశముందని వైద్యులు సూచించారు.

– మూర్ఛవ్యాధి సంకేతాలుగా ఉన్న క్యూటి సిండ్రోమ్ ఒక్కోసారి పిసిఆర్ చికిత్స చేసే అవకాశం కూడా ఉండదని వైద్యులు చెబుతున్నారు. దీంతో ఒక్కసారిగా గుండె పనితీరు ఆగిపోయి మృతి చెందే అవకాశముంటుందని వైద్యులు చెబుతున్నారు.

## గర్భిణులకు పిగ్మెంటేషన్ సమస్య?



మేడమ్, ఈ మధ్యే నాకు ప్రసవం అయ్యింది. బాబు పుట్టాడు. గర్భధారణ సమయంలో నా చర్మం మీద మచ్చలు వచ్చాయి. ఇప్పటికీ తగ్గలేదు. ఈ సమస్యకు పరిష్కారం ఉందా?

గర్భధారణ సమయంలో చాలామంది మహిళలకు ముఖం, మెడ, చేతులు, చంకలు తదితర భాగాల్లో నల్లటి మచ్చలు ఏర్పడతాయి. కొన్నిసార్లు ప్రసవం తర్వాత కూడా కొనసాగుతాయి. వీటిని వైద్య పరిభాషలో 'క్లోస్మా'గా వ్యవహరిస్తారు. మెలనిన్ అనే అమైనో యాసిడ్ కారణంగానే ఇదంతా జరుగుతుంది. అతినీల లోహిత కిరణాలకు చర్మం ప్రభావితం కావడం వల్ల ఈ సమస్య రావచ్చు. గర్భిణుల విషయానికొస్తే.. హార్మోన్ల మార్పు ప్రధాన కారణం. ఆ సమయంలో ఈస్ట్రోజెన్, ప్రొజెస్టిరాన్ హార్మోన్ల ఊట అధికంగా ఉంటుంది. ఆ ప్రభావం పిగ్మెంటేషన్‌కు దారితీస్తుంది. హార్మోన్లు సాధారణ స్థితికి చేరుకోగానే.. వాటంతట అవే మాయమైపోతాయి. మాతృత్వం కోసం తీసుకొనే కొన్ని ఔషధాల కారణంగా కూడా ఇలా జరగొచ్చు. జన్యువుల ప్రభావాన్నీ కాదనలేం. మహిళ జీవితంలో ఆ తొమ్మిది నెలలూ కీలకం. కాబట్టి, పిగ్మెంటేషన్ చికిత్స తీసుకోవడం కుదరదు. తీసుకున్నా.. దుష్ప్రభావం చూపవచ్చు. కాబట్టి, యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉన్న ఆహారం తీసుకోవడం, ఎండలోకి వెళ్తున్నప్పుడు సన్‌స్క్రీన్ లోషన్ రాసుకోవడం మంచిది. హైడ్రేషన్ ద్వారా కూడా ఈ సమస్యను నియంత్రించవచ్చు. కాబట్టి, పుష్కలంగా నీళ్లు తాగాలి. ప్రసవం తర్వాత, అదీ పిల్లలకు పాలిచ్చే దశ పూర్తయిన తర్వాతే.. పిగ్మెంటేషన్ చికిత్సకు వెళ్లడం శ్రేయస్కరం. మందులు, లేపనాలు, లేజర్ థెరపీ ద్వారా ఈ మచ్చలను తొలగించడం సాధ్యమే. కాబట్టి, భయపడాల్సిన పన్లేదు.



# సలార్ మూవీ ఎంతవరకు వచ్చిందంటే?




యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ ప్రస్తుతం మూడు ప్రాజెక్ట్స్ ని సెట్స్ పైన ఉంచాడు. అందులో ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో సలార్ మూవీ షూటింగ్ జరుగుతుంది. దాంతో పాటు మారుతీ సినిమా కూడా సెట్స్ పైన ఉంది. అలాగే ప్రాజెక్ట్ కె మూవీ సెట్స్ పైనే ఉంది. ఈ మూడు ప్రాజెక్ట్స్ దేనికవే ప్రత్యేకం కావడం విశేషం. ఇదిలా ఉంటే సలార్ మూవీ షూటింగ్ చివరి దశకి వచ్చినట్లుగా తెలుస్తుంది. సలార్ సినిమాని కూడా ప్రశాంత్ నీల్ రెండు భాగాలుగానే తెరకెక్కిస్తున్నట్లుగా టాక్ వినిపిస్తుంది. కేజీఎఫ్ సిరీస్ తో సూపర్ సక్సెస్ అందుకున్న ప్రశాంత్ నీల్ సలార్ ని కూడా అదే దిశలో నడిపించడానికి సిద్ధం అయ్యాడు. ఈ నేపథ్యంలో పార్ట్ వన్ షూటింగ్ కంప్లీట్ అయినట్లు తెలుస్తుంది. పార్ట్ 2 కి సంబందించిన కొన్ని కీలక సన్నివేశాలు షూట్ చేసినట్లు టాక్. అయితే సలార్ సినిమాకి సంబందించిన కొన్ని కీలక సన్నివేశాలు ప్యాచ్ వర్క్ మొత్తం ఈ నెల ఆఖరు లోపు ఫినిష్ చేసే యోచనలో ప్రశాంత్ నీల్ ఉన్నాడని తెలుస్తుంది. ఇప్పటికే సలార్ పార్ట్ 1 రిలీజ్ ని సెప్టెంబర్ లో ఉంటుందని ప్రశాంత్ నీల్ అనౌన్స్ చేసేశారు. ఇదిలా ఉంటే ప్రస్తుతం టాలీవుడ్ లో వినిపిస్తున్న టాక్ ప్రకారం సలార్ రెండు భాగాలు ఈ ఏడాదిలో రిలీజ్ కావని తెలుస్తుంది. పార్ట్ 1 ని ఈ ఏడాది కంప్లీట్ చేసి రిలీజ్ చేయడానికి సిద్ధం అయ్యాడు. దీని తర్వాత ఎన్టీఅర్ మూవీని స్టార్ట్ చేయబోతున్నట్లుగా సమాచారం. ఇక ఆ సినిమా కంప్లీట్ అయిన తర్వాత మరల సలార్ పార్ట్ 2ని తెరకెక్కించి ప్రేక్షకులకి అందించడానికి ప్రశాంత్ నీల్ ప్లాన్ చేసుకున్నట్లుగా ఇండస్ట్రీలో వినిపిస్తుంది. దీంతో సలార్ పార్ట్ 2 రిలీజ్ అనేది వచ్చే ఏడాది ఆఖరులో లేదంటే 2025 ఆరంభంలో ఉండే ఛాన్స్ ఉంటుందని ఫిల్మ్ నగర్ సర్కిల్ లో వినిపిస్తున్న మాట.

# మూడు గెటప్స్ లో బాలయ్య.. ఇంట్రెస్టింగ్ ?



నందమూరి బాలకృష్ణ – సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి కలయికలో సినిమా రాబోతున్న సంగతి తెలిసిందే. అయితే, బాలయ్య కోసం తాను ఓ భారీ యాక్షన్ కామెడీ సబ్జెక్ట్ ను రాసినట్లు అనిల్ రావిపూడి ఆ మధ్య ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు. కాగా ఈ సినిమా కథ గురించి, ఈ సినిమాలో బాలయ్య గెటప్స్ గురించి ఇంట్రెస్టింగ్ అప్ డేట్స్ వినపిస్తున్నాయి. బాలయ్య మొత్తం ఈ సినిమాలో మూడు గెటప్స్ లో కనిపించబోతున్నాడు. బాలయ్య పాత్ర ఒక్కటే అయినా.. మూడు స్టేజ్ ల్లో మూడు లుక్స్ లో బాలయ్య కనిపిస్తాడట. ముప్పై ఏళ్ల యువకుడి గెటప్ తో పాటు ఏభై ఏళ్ల వ్యక్తిగా.. అలాగే డెబ్బై ఏళ్ల పెద్దాయన గా కూడా బాలయ్య ఈ సినిమాలో కనిపించబోతున్నాడు. ఇక కథ విషయానికి వస్తే.. ముప్పై ఏళ్ల వయసులో ఆవేశంలో చేసిన గొడవల కారణంగా హీరోకి 14 ఏళ్లు శిక్ష పడుతుందట. అలా జైలు నుంచి ఏభై ఏళ్ల వయసులో విడుదలైన హీరో జీవితంలో చోటు చేసుకునే సంఘటనల ఆధారంగా ఈ సినిమా సాగుతుందట. బాలయ్య క్యారెక్టర్ వెరీ పవర్ ఫుల్ గా ఉన్నప్పటికీ.. మరోవైపు ఆ పాత్ర తాలూకు ఆలోచనలు, యాక్టివిటీస్ వెరీ ఫన్నీగా సాగుతాయట. అలాగే సినిమాలో ఫాదర్ – కూతురు మధ్య ఓ ఎమోషనల్ ట్రాక్ కూడా ఫుల్ ఎంటర్ టైన్ గా ఉంటుందని తెలుస్తోంది. అలాగే, ఫ్లాష్ బ్యాక్ చాలా వైల్డ్ గా ఉంటుందట. మొత్తానికి అనిల్ – బాలయ్య కలయికలో సినిమా అనగానే ఈ సినిమా పై భారీ అంచనాలు క్రియేట్ అయ్యాయి.

# ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్.. ప్లాన్ ఏమిటంటే?



ఆర్ఆర్ఆర్ తర్వాత ఏడాది పాటు గ్యాప్ తీసుకున్న ఎన్టీఆర్ ప్రస్తుతం కొరటాల శివ సినిమాని సెట్స్ పైకి తీసుకెళ్ళే ప్రయత్నంలో ఉన్న సంగతి తెలిసిందే. ఈ మూవీకి సంబందించిన స్క్రిప్ట్ వర్క్ కంప్లీట్ కాగా ప్రీ ప్రొడక్షన్ వర్క్ ప్రస్తుతం జరుగుతుంది. ఆర్ఆర్ఆర్ తర్వాత తారక్ చేస్తున్న సినిమా కావడంతో కచ్చితంగా భారీ అంచనాలు ఉంటాయి. అయితే సెంటిమెంట్ పరంగా చూసుకున్న రాజమౌళితో సినిమా చేసిన తర్వాత సదరు హీరో నెక్స్ట్ మూవీ డిజాస్టర్ అవుతుంది. ఈ సెంటిమెంట్ ని దృష్టిలో ఉంచుకొని ఇప్పటికే రెండు సార్లు అనుభవం ఉండటంతో తారక్ ఈ సారి పకడ్బందీగా స్క్రిప్ట్ ని కొరటాలతో సిద్ధం చేయించాడు. ఈ స్క్రిప్ట్ వర్క్ అనుకున్న ప్రకారం రావడంతో ఇప్పుడు ధైర్యం చేసి సెట్స్ పైకి వెళున్నారు. పాన్ ఇండియా లెవల్ లో తెరకెక్కుతున్న సినిమా కావడం కూడా పక్కా ప్లాన్ తో ప్రాజెక్ట్ ని తారక్ స్టార్ట్ చేస్తున్నాడు. ఇక ఈ నెల ఆఖరు ఈ మూవీకి సంబందించిన ఓపెనింగ్ లాంచింగ్ ఉంటుందని ఇప్పటికే తారక్ చెప్పేసాడు. అలాగే మార్చి నెల ఆఖరులో మూవీ రెగ్యులర్ షూటింగ్ స్టార్ట్ కాబోతుంది. ఇదిలా ఉంటే దీని తర్వాత తారక్ ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో సినిమా చేయబోతున్న సంగతి తెలిసిందే. ప్రశాంత్ నీల్ సలార్ మూవీ షూటింగ్ ఈ నెల ఆఖరు లేదంటే మార్చి మొదటి వారంలో కంప్లీట్ చేసి దాని పోస్ట్ ప్రొడక్షన్ పై దృష్టి పెడతాడు. ఈ నేపథ్యంలో ఆగష్టులో ఎన్టీఆర్ 31 మూవీకి సంబందించిన ప్రీప్రొడక్షన్ వర్క్ ని స్టార్ట్ చేసే ఛాన్స్ ఉందని తెలుస్తుంది. సెప్టెంబర్ లో సలార్ మూవీ రిలీజ్ అయిన తర్వాత నవంబర్ లేదా డిసెంబర్ నెలలో ఎన్టీఆర్ చిత్రం షూటింగ్ మొదలు పెట్టె ఛాన్స్ ఉందనే మాట టాలీవుడ్ సర్కిల్ లో వినిపిస్తుంది. అప్పటికి ఎన్టీఅర్ కొరటాల మూవీ షూటింగ్ కూడా కంప్లీట్ అవుతుందని తెలుస్తుంది. ఎన్టీఆర్ కొరటాల మూవీ షూటింగ్ వైజాగ్ హైదరాబాద్ గోవాలో మాత్రమే జరగనుంది. ఈ నేపథ్యంలో గ్యాప్ లేకుండా షెడ్యూల్స్ ని కొరటాల ప్లాన్ చేసినట్లు టాక్.

# శాకుంతలం ప్రేమికుల రోజు స్పెషల్ సమంత నుంచి ఐ ఫీస్ట్



టాలీవుడ్ లో లేడీ ఓరియంటెడ్ కథలతో దూసుకుపోతున్న స్టార్ హీరోయిన్ సమంత. ఈ బ్యూటీ గత ఏడాది యశోద సినిమాతో ప్రేక్షకుల ముందుకి వచ్చి సూపర్ హిట్ ని తన ఖాతాలో వేసుకుంది. ఈ ఏడాది శాకుంతలం మూవీతో ప్రేక్షకుల ముందుకి రావడానికి ఆమె సిద్ధం అవుతుంది. మహాభారతంలో శాకుంతల దుష్యంతుడి ప్రేమ కావ్యం ఆధారంగా ఈ సినిమాని గుణశేఖర్ ఆవిష్కరించారు. ఇదిలా ఉంటే ఈ సినిమాని ఏప్రిల్ లో రిలీజ్ చేయడానికి చిత్ర యూనిట్ సిద్ధం అవుతుంది. పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుగుతూ ఉండటంతో సినిమాని వాయిదా వేసారు. అయితే ఈ మూవీకి సంబందించిన బజ్ ఉండే విధంగా చిత్ర యూనిట్ సాంగ్స్ ని రిలీజ్ చేస్తూ ఉంది. ఇప్పటికే రెండు సాంగ్స్ ని ప్రేక్షకుల ముందుకి తీసుకొచ్చారు. మణిశర్మ ఈ మూవీకి సంగీతం అందిస్తున్న విషయం తెలిసిందే. ప్రేమకావ్యంలో ఉండే గొప్పతనాన్ని ఆవిష్కరించే విధంగా మణిశర్మ సరికొత్తగా సంగీతాన్ని అందిస్తున్నారు. ఇక ఈ సాంగ్స్ కూడా అద్భుతంగా ఆకట్టుకున్నాయి. ప్రేక్షకులకి భాగా చేరువ అయ్యాయి. మెలోడియస్ గా సాగే ఈ సాంగ్స్ విన్న తర్వాత చాలా కాలం తర్వాత కాస్తా వినసొంపుగా ఉన్నాయనే ఫీలింగ్ ని కలిగించాయి. ఇదిలా ఉంటే ప్రేమికుల రోజు సందర్భంగా శాకుంతలం మూవీ నుంచి మరో సాంగ్ ని విజువల్ ట్రీట్ గా ప్రేక్షకులకి అందించడానికి చిత్ర యూనిట్ రెడీ అవుతుంది. ఈ సాంగ్స్ మధుర గతమా అంటూ సాగే ఈ రొమాంటిక్ సాంగ్ ని ఫిబ్రవరి 14న రిలీజ్ చేయబోతున్నట్లు క్లారిటీ ఇచ్చారు. ఇక ఈ సాంగ్స్ పోస్టర్ చూస్తూ ఉంటే కచ్చితంగా ఇదొక ఐఫీస్ట్ గా సాంగ్ గా మారే అవకాశం ఉందనే టాక్ వినిపిస్తుంది. ముఖ్యంగా సమంత నుంచి పుష్పలో ఊ అంటావా సాంగ్ రొమాంటిక్ యాంగిల్ లో కుర్రాళ్ళకి భాగా చేరువ అయ్యింది. అందులో సమంత ఎక్స్ ప్రెషన్స్ తో అందరికి చెమటలు పట్టించింది. మరోసారి అలాంటి రొమాంటిక్ యాంగిల్ లో సాగే సాంగ్ ని ఇప్పుడు తీసుకొస్తున్నారు. ఇక ఈ సాంగ్ లో సమంత లీడ్ దేవ్ పటేల్ తో ఆన్ స్క్రీన్ కెమిస్ట్రీ అదిరిపోతుంది అని భావిస్తున్నారు. కచ్చితంగా సమంత నుంచి రొమాంటిక్ యాంగిల్ లో ప్రేక్షకులకి గిలిగింతలు పెట్టె స్థాయిలో ఈ సాంగ్ ఉంటుందనే మాట వినిపిస్తుంది.



## వైరల్ అవుతోన్న కింగ్ నాగార్జున సరికొత్త స్టైలిష్ పిక్స్!

టాలీవుడ్ స్టార్ హీరో, కింగ్ నాగార్జున చివరిసారిగా డైరెక్టర్ ప్రవీణ్ సత్తారు దర్శకత్వం వహించిన యాక్షన్ థ్రిల్లర్ ది ఘోస్ట్‌లో కనిపించారు. ఈ సినిమా తర్వాత నాగార్జున తన నెక్స్ట్ సినిమాను ప్రకటించలేదు. చాలా రోజుల తర్వాత నాగార్జున ఈరోజు ఉదయం పబ్లిక్ గా కనిపించారు. అతను తన కుమారులు నాగ చైతన్య మరియు అఖిల్‌తో కలిసి హైదరాబాద్ ఈ ప్రిక్స్ చూడటానికి వచ్చారు. పొడవాటి జుట్టు మరియు గడ్డంతో సూపర్ స్టైలిష్ గా ఉన్నారు. ఇందుకు సంబంధించిన ఫోటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ధమాకా రైటర్ ప్రసన్న కుమార్ దర్శకత్వంలో నాగార్జున ఒక యాక్షన్ కామెడీ సినిమాలో నటించనున్నాడని వినికిడి. ఈ సినిమాలో అల్లరి నరేష్ కీలక పాత్రలో నటించే అవకాశం ఉంది. ఈ చిత్రం కి సంబంధించిన మరిన్ని వివరాలు రానున్న వారాల్లో వెల్లడి కానున్నాయి.

# ఫిల్మ్ సిటీలో 'పుష్ప 2' భారీ యాక్షన్ !




ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ – క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ కలయికలో అత్యంత ప్రతిష్టాత్మకంగా వచ్చిన 'పుష్ప– ది రైజ్' చిత్రం సూపర్ హిట్ అయిన సంగతి తెలిసిందే. అయితే, ప్రస్తుతం, 'పుష్ప 2' పైనే బన్నీ – సుకుమార్ తమ ఫుల్ ఫోకస్ పెట్టారు. ప్రస్తుతం పుష్ప 2 షూటింగ్ రామోజీ ఫిల్మ్ సిటీలో జరుగుతోంది. ఈ షూట్ లో అల్లు అర్జున్ పాల్గొంటున్నాడు. బన్నీ పై ఓ భారీ యాక్షన్ సీక్వెన్స్ ను సుకుమార్ షూట్ చేస్తునట్టు తెలుస్తోంది. ఇక పుష్ప 2 ఇంటర్వెల్ లో బన్నీ డాన్ లుక్ లో కనిపిస్తాడని.. రష్మిక పాత్ర పాయింట్ ఆఫ్ వ్యూలో వచ్చే ఈ ట్విస్ట్, గొప్ప థ్రిల్లింగ్ ఎలిమెంట్ గా నిలుస్తోందని.. పైగా ఈ ట్విస్ట్ ఎవ్వరూ ఊహించని విధంగా ఉంటుందని వార్తలు వినిపిస్తున్నాయి. ఇక ఈ పుష్ప సీక్వెల్ లో కొన్ని కీలక పాత్రలతో పాటు పలు కొత్త పాత్రలు కూడా ఈ పుష్ప 2లో పరిచయం కానున్నాయి. ప్రముఖ నటీనటులు ఈ సీక్వెల్ లో కనిపించనున్నారు. అందుకే పుష్ప 2 కోసం ఫ్యాన్స్ రెట్టింపు ఆసక్తితో ఎదురు చూస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని భారీ ఎత్తున నిర్మించింది. ఈ చిత్రానికి దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందించనున్నారు. ఏది ఏమైనా 'పుష్ప సినిమాలో అల్లు అర్జున్ యాక్టింగ్ ఓ రేంజ్‌లో ఉంది. పుష్పరాజ్ లాంటి పాత్రను స్టార్ హీరో చేసి మెప్పించడం చాలా రిస్క్. బన్నీ ఆ రిస్క్ ను బాగా హ్యాండిల్ చేశాడు.

# ఇంట్రెస్టింగ్ పోస్ట్ షేర్ చేసిన హీరో నాని



నేచురల్ స్టార్, టాలీవుడ్ టాలెంటెడ్ హీరో నాని హీరోగా డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం లో తెరకెక్కిన రా అండ్ విలేజ్ యాక్షన్ డ్రామా దసరా. ఈ చిత్రం ను మార్చ్ 30, 2023 న వరల్డ్ వైడ్ గా థియేటర్ల లో గ్రాండ్ గా రిలీజ్ చేసేందుకు చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తుంది. ఈ మేరకు అందుకు సంబంధించిన ప్రమోషన్స్ ను వేగవంతం చేయడం జరిగింది. ఈ చిత్రం కి సంబంధించిన ప్రచార చిత్రాలకి ప్రేక్షకుల నుండి, అభిమానుల నుండి ఇప్పటికే సూపర్ రెస్పాన్స్ వచ్చింది. ఫస్ట్ సింగిల్, టీజర్ లు సినిమా పై భారీ అంచనాలను పెంచేశాయి. ఈ చిత్రం కి సంబంధించిన సెకండ్ సింగిల్ ఓరి వారి పాటను ఈ 13 వ తేదీన తెలుగు తో పాటుగా, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేశారు. ఇప్పటికే సెకండ్ సింగిల్ ప్రోమో ను రిలీజ్ చేయగా, హీరో నాని ఒక ఇంట్రెస్టింగ్ పోస్ట్ ను షేర్ చేశారు. మ్యూజిక్ డైరెక్టర్ సంతోష్ నారాయణన్ ఈ సెకండ్ సింగిల్ ను హమ్ చేస్తున్న షూటింగ్ క్లిప్ ను షేర్ చేశారు. అది చాలా బాగుంది. సరదాకి షూట్ చేశామని, కానీ, స్క్రీన్ పై సంతోష్ నారాయణన్ చంపేశారు అంటూ చెప్పుకొచ్చారు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ రా అండ్ విలేజ్ డ్రామా లో కీర్తి సురేష్ హీరోయిన్ గా నటిస్తుంది.


PAY BACK TO SOCIETY SNEHA CLUB

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో–ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

INVESTORS AMONGST MEMBERS SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao
DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu
Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao
Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :

| | | | |
|---|---|---|---|
| Hyderabad | 76600 27682, 7842106355 | Tirupathi | 94400 77239 |
| Visakhapatnam | 0891-2791205, 9246663046 | Bapatla | 94403 20562 |
| | 7660027696, 7660027664 | Ponnur | 99089 91763 |
| Vijayawada | 76600 27670, 900062111 | Cherukupalli | 79958 56068 |
| | | Karlapalem | 76600 27676 |

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989